## మట్టి వినాయకులనే పూజించండి

అధికారులతో చవితి నిమజ్జనం,
ఏర్పాట్లపై సమీక్ష
లోటుపాట్లు లేకుండా
నిర్వహిస్తామని పొన్నం హామీ




# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

ఆర్థిక అంశాలపైనే
ప్రధానంగా చర్చ
పోలవరం, రాజధానికి
నిధులపై ప్రస్తావన




సూర్యాపేట ఆదివారం 18-8-2024 ఎడిటర్ : కాముల్ల కాంతయ్య సంపుటి : 3 సంచిక : 175 పేజీలు : 4 వెల : రూ.1/-


# కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

### విధులు బహిష్కరించి నిరసనలు..ధర్నాలు

### కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు




**న్యూఢిల్లీ,ఆగస్ట్17(నిజం చెపుతాం)**

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్ట్రాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై సీఎం సమీక్ష

### కొత్త హైకోర్టు నుంచి మెట్రో మార్గాల అన్వేషణ



**హైదరాబాద్,ఆగస్ట్17(నిజం చెపుతాం)**

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహిoచారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ రూట్ మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. అవుటర్ రింగ్‌రోడ్డు నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సీఎం సూచించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ప్రణాళికలు చేయాలన్నారు.

# దసరా నుంచి స్కిల్ వర్సిటీలో శిక్షణ

### అందుబాటులోకి దాదాపు 20 కోర్సులు

### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతికుమారి వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్17 (నిజం చెపుతాం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు రూపుదిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దసరా పండగ నుంచి కోర్సులు ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా దాదాపు 20కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రాథమికంగా ఆరు కోర్సులను ముందుగా ప్రారంభించాలని నిర్ణయించినట్లు సీఎస్ వివరించారు. స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాలు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై శనివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ముచ్చర్ల వద్ద కేటాయించిన 57ఎకరాల స్థలంలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయాన్ని సీఎస్ గుర్తు చేశారు. నిర్మాణ పనులు ముగిసేంతవరకు తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహిస్తామని శాంతి కుమారి తెలిపారు. తరగతులను ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా, నాక్ లేదా నిథమ్ కళాశాలలో నిర్వహిస్తామని ఆమె చెప్పుకొచ్చారు. ఇప్పటికే విశ్వవిద్యాలయం ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రాను, కో-ఛైర్మన్‌గా శ్రీనివాస సి.రాజును నియమించినట్లు పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20కోర్సులను ప్రారంభించేం దుకు ప్రణాళికలు రూపొందించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలో సర్టిఫికెట్, డిప÷-లొమా కోర్సులను ప్రారంభిస్తామని సీఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు. దేశంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్బీఐ, ఎన్‌ఏసీ, డా.రెడ్డి, టీవీఏజీఏ, అదానీ, సీఐఐ కంపెనీలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించాయని ఆమె వెల్లడించారు. ఈ సంస్థలు తమ కంపెనీల్లోని వివిధ విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ లోగో, వైబ్ సైట్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎస్ శాంతి కుమారి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేశ్ రంజన్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొ.వెంకటరమణ, శ్రీనిరాజు, వీవీఎల్ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి



-రుణమాఫీపై తప్పుడు లెక్కలతో బురిడీ
-గ్రామాల్లో రైతులు తిరగబడుతున్నా చలనం లేదు
-ఏ గ్రామానికైనా వెళ్లి చర్చించడానికి నేను సిద్ధం
-పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రాజీనామా గురించి అడగాలి
-ఎదురుదాడితో నిజాలు దాచలేరని హరీష్ రావు ఘాటు విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్17 (నిజం చెపుతాం)**

సీఎం రేవంత్ రెడ్డి తొండి చేయడంలో తోపు.. బూతులు తిట్టడంలో టాప్ అని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఈ రెండు విషయాల్లో ఆయన్ను కొట్టేవాడు లేరని విమర్శించారు. రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు భేషరతుగా రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..రుణమాఫీ కాలేదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని..రైతులు ధర్నా చేస్తున్నారని.. ప్రధాన ప్రతిపక్షంగా తాము సాక్ష్యాలతో చెబుతున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇంత జరుగుతున్నా కళ్లు, చెవులు, నోరులేనట్టుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో చూస్తే హాస్టళ్లలో ఎలుకలు కొరుకుతున్నాయి.. డెంగ్యూ, మలేరియాతో ఆస్పత్రుల్లో మంచాలు దొరకట్లేవు.. పల్లెల్లో పారిశుధ్యం పడకెక్కిందని అన్నారు. చోర్ ఉల్టా కొత్వాల్‌కే డాంటే అన్నట్టుగా తానే రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీలో కోత.. మాటలేమో రోత అన్నట్టుగా రేవంత్ రెడ్డి వైఖరి ఉందన్నారు. బూతులు తిడితే రైతు రుణమాఫీ పూర్తవుతుందా? అని ప్రశ్నించారు. రంకెలు వేస్తే అంకెలు మారిపోవని, అబద్ధాలు నిజమైపోవని తెలిపారు. పాలకుడిగా రేవంత్ రెడ్డి పాపాలు మూటగట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు తీరని ద్రోహం చేశావు.. దేవుళ్లకు తీరని అపచారం చేశావని మండిపడ్డారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి, మాట తప్పిన పాపం ఊరికే పోదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎంతసేపు తనను వ్యక్తిగతంగా నిందించే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కొడంగల్‌లో ఓడిపోలేదా? రాజకీయ సన్యాసం తీసుకున్నావా? అని నిలదీశారు. ప్రజల కోసం,తెలంగాణ రాష్ట్రం కోసం రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి, ఒకసారి మంత్రి పదవికి తమ నాయకుడు కేసీఆర్ చెబితే రాజీనామా చేసిన చరిత్ర తమకు, బీఆర్ఎస్‌కు పార్టీకి ఉన్నదని హరీశ్‌రావు తెలిపారు. చంద్రబాబు సంకల జొర్రి, రైఫిల్ పట్టుకుని తెలంగాణ ప్రజల మీదకు బయల్దేరిన చరిత్ర నీది అని మండిపడ్డారు. అదే తెలంగాణ ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర నాది అని అన్నారు. రుణమాఫీ చేసినా.. రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు.

# రాబోయే 20 ఏళ్ల లక్ష్యంతో వెళుతున్నం

### విదేశీ పర్యటనలో పెట్టుబడులు రాబట్టాం

### విహారయాత్రకు వెళ్లామనుకునే వారికి మంత్రి సమాధానం

**హైదరాబాద్,ఆగస్ట్17(నిజం చెపుతాం)**

రాబోయే 20ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఏంటో తెలిపేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బృందం అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలు చేసినట్లు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తాము ఎంటర్‌టైన్‌మెంట్ కోసం విదేశీ పర్యటనకు వెళ్లలేదని మంత్రి చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా విదేశీ సంస్థలకు నమ్మకం కలిగించేందుకే పర్యటన చేసినట్లు చెప్పుకొచ్చారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలో రూ.31వేల కోట్ల పెట్టుబడులు, 19 ఒక్షజలు చేసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. వీటి వల్ల 30వేల ఉద్యోగాల కల్పన జరిగే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఏఐ, స్కిల్ యూనివర్సిటీ, మూసీ నది అభివృద్ధిపై పలువురితో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెట్టుబడుల కోసం అమెరికాకు సీఎం వెళ్లడం ఇదే తొలిసారని మంత్రి చెప్పుకొచ్చారు. ఆ ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. పర్యటన వల్ల కాగ్నిజెంట్, ఆర్ అండ్ డీ వంటి సంస్థల విస్తరణ ప్రత్యక్షంగా చూస్తున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కార్నింగ్ వంటి సంస్థలు తెలంగాణను విడిచి పోతున్నాయని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. కార్నింగ్ సంస్థలతో చర్చలు జరిపామని వారు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకున్నట్లు వెల్లడించారు. రెండు, మూడు నెలల్లో రాష్ట్రంలో అమెజాన్ లాంటి సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.



# మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి


### సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై భట్టి సమీక్ష

**హైదరాబాద్,ఆగస్ట్17(నిజం చెపుతాం)**



సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై జరిగిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని.. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో లిథియం, అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలన్నారు.

# గుట్టుగా నగదు లావాదేవీలు




**న్యూఢిల్లీ,ఆగస్ట్17(నిజం చెపుతాం)**

రెండు లోలకు మించి నగదు లావాదేవీలపై ఐటిశాఖ కన్నేసింది. డిజిటల్ లావాదేవీలు అందుబాటులోకి వచ్చినా నగదు లావాదేవీలు మాత్రం కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్ద మొత్తంలో లావాదేవీలపై ఆంక్షలు ఉన్నా.. నిఘా కొరవడడంతో యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. తాజాగా ఈ విషయమై కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఐటీ శాఖకు కీలక ఆదేశాలు ఇచ్చింది. హోటళ్లు, లగ్జరీ బ్రాండ్ విక్రయాలు, హాస్పిటళ్లు, ఐవీఎఫ్ క్లినిక్స్ వద్ద 'పెద్ద' మొత్తంలో నగదు లావాదేవీలు జరుగుతున్నాయని, వాటిపై దృష్టి సారించాల్సి ఉందని సూచించింది. ఈ మేరకు వార్షిక ప్రణాళికను ఇటీవల విడుదల చేసింది. సాధారణంగా రూ.2 లక్షలకు పైబడి నగదు లావాదేవీలు జరిగితే ఆ వివరాలు ఆర్థిక సంస్థలకు నివేదించాల్సి ఉంటుంది. కానీ నిబంధనలు అతిక్రమించి పెద్ద మొత్తంలో లావాదేవీలు యథేచ్ఛగా జరుగుతున్నాయని ఐటీ శాఖకు సీబీడీటీ తెలిపింది

# యధావిధిగా విద్యుత్ బిల్లులు చెల్లింపు

### డిజిటల్ పేమెంట్స్‌కు మళ్లీ అనుమతి



**హైదరాబాద్,ఆగస్ట్17(నిజం చెపుతాం)**

తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగదారులకు కష్టాలు తప్పాయి.రెండు నెలలుగా పడుతున్న సమస్యకు పరిష్కారం లభించింది. చేసిన తప్పును తెలుసుకున్న డిస్కంలు దారిలోకి వచ్చాయి. ఎప్పటి మాదిరిగానే డిజిటల్ పేమెంట్స్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా చెల్లించవచ్చని సెలవిచ్చాయి. డిజిటల్ పేమెంట్ యాప్స్ వచ్చిన తర్వాత కరెంటు బిల్లులు చెల్లించడం చాలా సులభమైపోయింది. అంతకు ముందు ఈ బిల్లు చెల్లించేందుకు పెద్ద యుద్ధాలే జరిగేవి. అయితే ఈ మధ్య కాలంలో డిస్కంలు తీసుకున్న నిర్ణయం చాలా వివాదాస్పదమైంది. డిజిటల్ పేమెంట్ యాప్స్ ద్వారా బిల్లులు చెల్లించడానికి వీల్లేదని చెప్పడంతో

## రింతాడా -2 రైతుసేవా కేంద్రం అందుబాటులోకి రాజ్మా విత్తనం ప్రతి రైతుకి ఈ- పంట నమోదు తప్పనిసరి .



**నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా**
ప్రభుత్వం ద్వారా 90% సబ్సిడీ కి పంపిణీ చేసే రాజ్మా విత్తనాలు రింతాడా -2 రైతుసేవా కేంద్రానికి చేరాయి. రింతాడా -2 పరిధిలో గల రాజ్మా పంట విస్తీర్ణమును బట్టి 32క్వింటాల విత్తనం ఏపీ ఎస్ ఎస్ డి సి ద్వారా పంపిణీ జరిగింది. విత్తనం మొలక శాతాన్ని పరీక్షించి వారంలోగా విత్తనం పంపిణీ చేయబడుతుందని తెలియచేసారు అలాగే ఈ ఖరీఫ్ 2024 సీజన్ కి సంబంధించి %వ%-పంట నమోదు ప్రారంభం అయ్యింది కాబట్టి ప్రతి రైతు కూడా ఈ- పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగీత తెలియజేసారు.

## హాస్పటల్స్ లో వైద్య ఆరోగ్య సమస్యలు.మెరుగుపరచి గిరిజనులు మెరుగైన వైద్యం అందించాలి



**నిజం న్యూస్ జీకే విధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా**
అల్లూరి జిల్లాబీజేపీ నాయకులు శనివారం రాష్ట్ర ఆరోగ్యాశాఖ మంత్రివర్యులను కలసి గిరిజన ప్రాంత ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో తలెత్తుతున్న పలుసమస్యలపై వినతి పత్రం అందజేశారు. బీజేపీ నాయకులు హెల్త్ మినిస్టర్ తో మాట్లడుతూ గిరిజనులు సమయానికి సరైన వైద్యం అందక మత శిశు మరణాలతో పాటు సాధారణ మరణాలు ఎక్కువగా సంభవి%శీ%స్తున్నాయి. అని మరణాలు సంభవించడానికి గల కారణాలు మంత్రివర్యులు వివరిస్తూ ఏజెన్సీ హాస్పటల్స్ లో. వైద్య సిబ్బంది ఉన్న రోగి తాలూకా సమస్యలకు గుర్తించింది వైద్యం చేసే సామర్థ్యంఇక్కడి హాస్పటల్స్లోలేకనే మైదనా ప్రాంతంలో ఉన్న కేజీహచ్ వంటి హాస్పటల్స్ వెళ్ళేలోపే మనిషి శవంగా తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని చాలా చోట్ల వైద్య సిబ్బంది కొరత కూడ ప్రధాన కారణం ఏజెన్సీ ప్రాంతం చింతపల్లి.జీకే వీధి కోయ్యూరు వంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెల్ప్ డెస్క్ పాడేరు హాస్పటల్ నందు కిడ్నీ పెసెంట్లకు డయాలసిస్ వార్డుఏర్పాటు ఇక్కడే డయాలసిస్ చేసేల చర్యలు తీసుకోవాలని మరియు ఎవరైతే రక్త హీనతతో సికిల్ సెల్ ఎనీమియా తో బాధపడుతున్నారో వారికి కూడా హాస్పటల్స్ లో మందులు అందుబాటులో వుంచి సకాలంలోవైద్యం అందించే స్పెషాలిటీ మౌలిక సదుపాయాలు కోరడం జరిగింది ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించి గిరిజన ప్రాంతం అంతటా డోలి మోతలు నివారణ చర్యల తీసుకోవడంలో భాగంగా రోడ్ల నిర్మాణం తో పాటు మొబైల్ అంబులెన్స్. సౌకర్యం మరియు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి విభాగ కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని అల్లూరి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బో%శీ%డ్ల చిరంజీవి. యువ మోర్చ జిల్లా జనరల్ సెక్రటరీ. కకూరు శేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదుల్ల శ్రీను ఓబీసీ మోర్చ . జిల్లా అధ్యక్షులు కాకరాపల్లి సుబ్రమణ్యం. ఎస్సీ మోర్చరాష్ట్ర సెక్రెటరీ పెనుమాక రవికుమార్ పత్రిక ప్రకటన లో తెలియజేశారు

## పంగిడిగూడెం జగనన్న కాలనీలో వృధాగా పోతున్న తాగునీరు



**ఏలూరు ఆగస్టు 17 (నిజం పత్రిక ప్రతినిధి):**
ఉంగుటూరు నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామంలో జగనన్న కాలనీకి వెళ్లే రహదారిలో తాగునీటి సరఫరా చేసే బోరు నుండి రోజుల తరబడి తాగునీరు ధారాళంగా వృధాగా పోతున్నా సంబంధిత పంచాయతీ అధికారికి పట్టించుకోవడంలేదని స్థానికలు చెబుతున్నారు. కాలనీతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఈ బోరు ద్వారా తాగునీరు సరఫరా జరుగుతొంది. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి. తాగునీరు కలుషితం అయితే ప్రజలు అనారోగ్యం బారిన పడతారు. కొద్దిరోజుల క్రితం ఇదే మండలంలో కొందరు అతిసారం బారిన పడి ఆసుపత్రుల పాలయ్యారు. ఈ విషయమై ఇన్చార్జి కార్యదర్శి అయినా ద్వారకాతిరుమల పంచాయతీ కార్యదర్శి దృష్టికి తేవడానికి నిజం పత్రిక ప్రతినిధి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తాగునీరు రాకపోతుందని, సంబంధిత అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వీ ఆర్ వో శేషగిరి సేవలకు గుర్తింపు



**ఏలూరు ఆగస్టు 17 (నిజం పత్రిక ప్రతినిధి):**
ఏలూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెండా ఆవిష్కరణ అనంతరం గృహ నిర్మాణ శాఖామంత్రి గొలుసు పార్థసారథి పేతురు మీదుగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి, వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన కళాకారులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చాటపర్రు గ్రామ రెవిన్యూ అధికారి రావుకు మంత్రి ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కే ప్రతాప్ కిషోర్, జాయింట్ కలెక్టర్, న్యాయమూర్తి సమక్షంలో ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గత జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ హయాంలో మొదటిసారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న శేషగిరి 2024 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మరో పర్యాయం ప్రశంసా పత్రాన్ని వీఆర్వో శేషగిరి సేవలను గుర్తించి అందించారు.

## వైద్యురాలిపై అత్యాచారాన్ని నిరసిస్తూ రింతాడలో కొవ్వొత్తుల ర్యాలీ

**నిజం న్యూస్ గూడెం**
**కొత్తవీధి అల్లూరి జిల్లా**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తా లో మహిళ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామ పరిధిలోని ప్రజలు భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు మన్యపుత్ర సేవా సంఘం అధ్యక్షుడు సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలు నాయకులు సంయుక్తంగా వైద్యురాలపై జరిగిన అత్యాచార సంఘటనను నిరసిస్తూ ఈ ర్యాలీ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. వైద్యురాలిపై అత్యాచారం చేసిన బాధ్యులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు.



## సీనియర్ అసిస్టెంట్ జగదీష్ చంద్ర ప్రసాద్ కు పదోన్నతి



**ఏలూరు ఆగస్టు 17 (నిజం పత్రిక ప్రతినిధి):**
ఏలూరు రూరల్ మండలం చాటపర్రు సచివాలయంలో 2019 నుండి 2024 ఆగస్టు వరకు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే జగదీష్ చంద్ర ప్రసాద్ కు గ్రేడ్ -2 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి పొందారు. ఆయనను మల్కాపురం సచివాలయం కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన మల్కాపురం సచివాలయ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలను, సచివాలయ సిబ్బందిని అందర్నీ కలుపుకొని తన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని తెలిపారు.

## వర్షం చినుకు పడితే చెరువును తలపిస్తున్న రింతాడ జంక్షన్ లోని రోడ్డు



**నిజం న్యూస్ గూడెం కొత్తవీధి అల్లూరి జిల్లా**
గూడెం కొత్తవీధి,అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ కేంద్రంలోని రింతాడ వై జంక్షన్ వద్ద వర్షం పడితే రోడ్డు చెరువును తలపిస్తుంది. నేషనల్ హైవే నిర్మిస్తుండటంతో కేడీపేట చింతపల్లి మార్గం రోడ్డు ఎత్తు పెంచటంతో గూడెం కొత్తవీధి వైపు వెళు తున్న రోడ్డు డౌన్ అయిపోయింది. దీంతో వర్షం పడితే ఎక్కువ ప్రాంతాల నీరు ఈ రోడ్డుపైకి వచ్చి చెరువును తలపిస్తుంది. దీంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇక్కడ నీరు నిల్వ లేకుండా చేయాలని పలువురు వాహన చోధకులు డిమాండ్ చేస్తున్నారు.

## దివిస్ పరిశ్రమ కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### యాదాద్రి భువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



**చౌటుప్పల్,ఆగస్టు17 (నిజంచెపుతాం):**
చౌటుప్పల్ పరిసర గ్రామాలలో దివిస్ పరిశ్రమ కాలుష్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని యాదాద్రి భువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు.
దివిస్ పరిశ్రమ నుండి వెలువడే రసాయనాల వల్ల భూగర్భ కాలుష్యం ఏర్పడి ఆరెగూడెం గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, వేసిన పంటలు తీవ్రంగా నష్టపోతున్నారని, బర్రెలు,మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని సిపిఎం బృందం పరిశీలనలో తేలిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. దివిస్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న రైతాంగ సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ దివిస్ చుట్టుపక్కల గ్రామాలలో 200 నుండి 300 ఫీట్ల లోతుల్లో రసాయనలతో పూర్తిగ భూగర్భ జలాలు కాలుష్యంగా మారి బోరు నుంచి వచ్చే నీళ్లు వ్యవసాయానికి, గేదెలు త్రాగకుండా దుర్గంధమైన వాసనతో నిరుపయోగంగా మారాయని అన్నారు. వ్యవసాయం,గేదెలు పై ఆధారపడిన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ప్రజలకు అనారోగ్య సమస్యలు,గేదెలకు చర్మ వ్యాధుల తో మృత్యువాత పడుత ఉన్నాయి.అన్నారు
పరిశ్రమల కాలుష్యం వల్ల భవిష్యత్తులో నోమ్యాన్ జోన్ గా ప్రకటించే అవకాశం ఉందని అన్నారు. కాలుష్యం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతా ఉంటే పిసిబి అధికారులు కంపెనీ యాజమాన్యం ముడుపుల మత్తులో ఉన్నారని అన్నారు. ప్రజల మద్దతు ఎన్నికైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కంపెనీల కాలుష్యం పట్ల స్పందించక పోవడం కారణం ఏంటని అన్నారు. కంపెనీల కాలుష్యం పట్ల ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని అన్నారు.దివిస్ పరిశ్రమ కాలుష్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 21వ తేదీన నష్టపోయిన రైతులతో కలెక్టర్ ను కలుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, నాయకులు బోయ యాదయ్య రైతులు అనంతుల రాములు, గుండెబోయిన బాలకృష్ణ,సబిత, శ్రీరాముల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా నల్లగొండ జిల్లాను మార్చడమే ప్రతి ఒక్కరి లక్ష్యం...

### జిల్లా కలెక్టర్ కసి రెడ్డి నారాయణరెడ్డి. జిల్లా ఎస్పీ.

**చింతపల్లి. ఆగస్టు 17 నిజం చెపుతాం**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశానుసారం నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే జిల్లా ప్రభుత్వ అధికారుల లక్ష్యమన నల్లగొండ జిల్లా కలెక్టర్ కశిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.. స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ గొడకొండ్ల గ్రామంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాల నిషేధంపై వ్యాసరచన పోటీలను నిర్వహించి మండల, జిల్లా సాయి పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలోచింతపల్లి మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మాల్ వెంకటేశ్వర్ గ్రామానికి చెందిన, పవన్ కిషోర్ ఏడో తరగతి విద్యార్థి మండల స్థాయిలోప్రథమ బహుమతి గెలుచుకునిగా,జిల్లాస్థాయిలోజరిగిన పాటల పోటీలో, ద్వితీయ బహుమతి పొంది జిల్లా కలెక్టర్ కసి రెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థిని శ్రీకృతి ఉపన్యాస పోటీలో మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగాశనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కృష్ణవేణి, ఎండి అన్వర్, నల్ల నరసింహ, రవీందర్ తదితర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బెంగాల్ ఘటనకు నిరసనగా క్రోవ్వొత్తుల ప్రదర్శన

### వైద్య విద్యార్థి మృతికి కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలి.. జూకంటి ప్రవీణ్



**రాజాపేట,ఆగస్టు17( నిజంచెపుతాం)**
కలకత్తా నగరంలో ట్రైనీ వైద్య విద్యార్థి పై లైంగిక దాడి చేసి హత్య చేసినటువంటి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాజపేట మండల కేంద్రంలో దళిత బహుజన సంఘాలు, గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొవత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్, ఎంఈఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మోత్కుపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు జీవం పోసి ప్రాణాలు కాపాడే వైద్యుల పైన ఇటువంటి లైంగిక అత్యాచారాలు జరగడం సభ్య సమాజం తలదించుకునే చర్య అన్నారు. దుండగులు ఎంతటి వారైనా కఠినమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బాధిత కుటుంబానికి గౌరవప్రదమైన ఎక్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఎఫ్ మండల నాయకులు పి సమ్మయ్య మాదిగ మాదిగ, గ్రామీణ వైద్యుల సంఘం, నేతలు, చింతల రవి, ఠాకూర్ కిషన్ సింగ్, దివాకర్,అఖిలపక్ష నాయకులు, బెడుద వీరేశం, బిర్రు లవన్ కుమార్, బిక్షపతి గౌడ్, జంగ యాదగిరి,గుర్రం స్వామి, తదితరులు పాల్గొన్నారు

## మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి

సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకు అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించు కోవాలని అధికారులకు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఎ÷-లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డీపీఆర్లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని విక్రమార్కకు వివరించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి
ఆరంభిస్తారని భట్టి ఆరా తీశారు. సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ పాల్గొన్నారు.

## యధావిధిగా విద్యుత్ బిల్లులు చెల్లింపు

చాలామంది కన్ఫ్యూజ్ అయ్యారు. ఇబ్బంది పడ్డారు. రెండు నెలల క్రితం కరెంటు బిల్లులు డిజిటల్ పేమెంట్ యాప్స్ ద్వారా కాకుండా నేరుగా గానీ లేదా అధికారిక వెబ్సైట్స్ ద్వారా అయినా చెల్లించాలని కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అయితే కొందరు ఇప్పటికీ కొత్త విధానానికి టర్న్ అవ్వలేదు. మరికొందరు నేరుగా వెళ్లి చెల్లిస్తున్నారు. ఇంకొందరు డిస్కమ్లు సూచించిన వెబ్సైట్, యాప్ ద్వారా చెల్లిస్తున్నారు. దీని వల్ల కరెంటుబిల్లు చెల్లింపులపై తీవ్ర ప్రభావం చూపించింది. చాలా వరకు బకాయిలు పేరుకుపోయాయి. డిస్కంలు సూచించిన యాప్స్, వెబ్సైట్ సరిగా పనిచేయడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయి. ఇలా అన్ని విధాలుగా ఇబ్బందు ఎదురుకావడంతో డిస్కంలు పునరాలోచించుకున్నాయి. వినియోగదారులు అలవాటు పడిన విధానంలో కాకుండా మార్పులు చేసి తప్పు చేశామని భావించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. పరిస్థితిలో మార్పు తీసుకొచ్చేందుకు పాత విధానంలోనే కరెంటు బిల్లులు చెల్లించుకోవచ్చని సెలవిచ్చాయి. ఫోన్పే, గూగుల్పే, అమెజాన్ పే, పేటీఎం ఇలా వివిధ డిజిటల్ పేమెంట్స్ ద్వారా బిల్లులు చెల్లించ వచ్చని పేర్కొన్నాయి. చేసిన తప్పు గ్రహించిన ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవడంతో అటు వినియోగదారులు కూడా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. విషయాన్ని అందరికీ తెలిసేలా విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. అధికారిక వెబ్సైట్లో ప్రకటనలు పెట్టారు. సోషల్ మీడియాలో కూడా పోస్టులు పెట్టారు.

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై సీఎం సమీక్ష

రోడ్, మెట్రో మార్గాలకు భూసేకరణ ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హకీంపేట లేదా గచ్చిబౌలిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రతిపాదించారు. స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ సైన్స్ సహా సుమారు డజనుపైగా కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల సియోల్లో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యానికి కేఎన్ఎఎస్యూ ప్రాథమికంగా అంగీకరించిందని ఈ సందర్భంగా సీఎం తెలిపారు.

## మట్టి వినాయకులనే పూజించండి

**హైదరాబాద్,ఆగస్ట్17 (నిజం చెపుతాం)**
వినాయక చవితి ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించింది. వినాయక చవితి, వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ విభాగాల అధినేతలతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్ల గురించి చర్చించామని మీడియాకు వివరించారు. వినాయక చవితి సందర్భంగా గతంలో లోపాలు జరిగాయని, ఆ లోటుపాట్లు లేకుండా ఈ సారి నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బోనాల పండగను ఘనంగా నిర్వహించామని.. అదేవిధంగా వినాయక చవితి పండగ, నిమజ్జనం జరిపిస్తామని వివరించారు. వినాయక చవితి, నిమజ్జనానికి సంబంధించి ప్రజా ప్రతినిధులు, గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో వారం రోజుల్లో సమావేశం అవుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ముంబై అని వివరించారు. ఆ తర్వాత హైదరాబాద్కు పేరు ఉందన్నారు. హైదరాబాద్ నగర ఇమేజ్ పెంచేలా వినాయక చవితి, నిమజ్జనం జరిగేలా చూస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు
వినాయక చవితిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అయ్యేలా చేస్తామని వెల్లడించారు. అందరిని కలుపుకొని పండుగను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎక్కడా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. మండపాలు ఏర్పాటు చేసుకునే వారంతా పోలీసులకు వివరాలు అందచేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలు పెట్టాలని మండపాల నిర్వాహకులకు మంత్రి సూచనలు చేశారు. హీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుంచి మట్టి విగ్రహాల పంపిణీపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి తో పాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. .హైదరాబాద్లో వినాయక నిమజ్జనం హుస్సేన్ సాగర్లో జరుగుతోంది. ఖైరతాబాద్ మహా గణపతి సహా ఇతర వినాయకుల నిమజ్జనం ఇక్కడే చేస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో భారీ గణనాథులను రూపొందిస్తారు. ఇప్పటికే సాగర్ కలుషితం అయ్యింది. వినాయక నిమజ్జనం నేపథ్యంలో మరింత కలుషితం అవుతోందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు.

## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటి

**న్యూఢిల్లీ,ఆగస్ట్17 (నిజం చెపుతాం)**
ఏపీ సీఎం చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో చర్చించినట్టు సమాచారం. ముఖ్యంగా రుణాలు రీ షెడ్యూల్ చేయాలని కోరినట్లు తెలుస్తోంది.
పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. ఆయా నిధుల మంజూరుపై ప్రధానితో మాట్లాడినట్లు చేయనున్నట్లు ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ నిధుల విడుదలపైనా చంద్రబాబు వాకబు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా వెనకబడిన జిల్లాల జాబితాలో ఉన్న 8 జిల్లాలకు ఆర్థికసాయం కింద నిధులు విడుదల చేయాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది.తెలుస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం

# బాలికలు లక్ష్యంతో చదవాలి

**జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలి.**
**సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, ఎస్పి సూర్యాపేట.**
**భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో కలిసి మొక్కలు నాటిన ఎస్పీ.**
**ఎస్పీ రాఖీ కట్టిన విద్యార్థినులు.**







**సూర్యాపేట ఆగస్టు 17 చెపుతాం న్యూస్**

భేటీ బచావో – భేటీ పడావో అవగాహన కార్యక్రమాల లో భాగంగా ఈరోజు శిశు సంక్షేమ శాఖ వారి అధ్వర్యంలో ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు విద్యార్థినులతో కలిసి ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా విద్యార్థులలో ఎస్పీమాట్లాడుతూ జీవితంలో అత్యున్నత స్థాయికి చేరాలని, జీవితంలో మంచి సక్సెస్ కోసం లక్ష్యం ఎంచుకుని ప్రణాళికతో చదువుకోవాలని ఆకాంక్షించారు, బాలికలకు శుభాకాంక్షలు తెలిపి తోటి వారికి ఆదర్శం కావాలి, తల్లిదండ్రుల కళను సాకారం చేయాలి, గురువులకు పేరు తేవాలి అన్నారు. బాలికల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి అని కోరారు. బాల బాలికల రక్షణలో జిల్లా సంక్షేమ, శిశు సంక్షేమ శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. భాలికలతో మొక్కలు నాటిన అనంతరం విద్యార్థినులు ఎస్పీ పోలీసు సిబ్బందికి రాఖీ కట్టారు, మిఠాయిలు పంచి బాలికలకు ఎస్పీ రాఖీ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆర్మడ్ అదనపు ఎస్పీ జానార్ధన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, %=×% నారాయణ రాజు, చైల్డ్ వెల్ఫేర్ అధికారి కిరణ్మయి, కోఆర్డినేటర్ చైతన్య, రేవతి, వినోద్, తేజస్విని, జెడ్పీ పాఠశాల విద్యార్థినులు ఉన్నారు.

## పెన్‌పహాడ్ వ్యవసాయ అధికారిగా భానోత్ అనిల్ కుమార్



**పెన్ పహాడ్ ఆగస్టు 17 నిజం చెపుతాం:**
పెన్ పహాడ్ నూతన వ్యవసాయ అధికారిగా భానోత్ అనిల్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించినారు మునగాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై పెన్ పహాడ్ వ్యవసాయ అధికారిగా విచ్చేసినారు ఇప్పటివరకు పెన్ పహాడ్ వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన కృష్ణ సందీప్ బదిలీపై సూర్యాపేట మండలానికి వెళ్ళినారు.

## పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ పై అవగాహన కల్పించిన వ్యవసాయ కళాశాల బృందం




**పెన్ పహాడ్ ఆగస్టు 17 నిజం చెపుతాం:**
పత్తిలో రసం పీల్చే పురుగులు నివారణకు సస్యరక్షణ చర్యలో భాగంగా జిగురు అట్టలు వినియోగంపై జగన్నాథ్ వ్యవసాయ విశ్వ విద్యాలయ విద్యార్థుల బృందం శుక్రవారం మండల కేంద్రంలోని పత్తి సాగు చేస్తున్న రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సస్యరక్షణ చర్యల గురించి, రసం పీల్చే పురుగులు పసుపు రంగు జిగురు అట్టలు, తెల్ల దోమలు తెలుపు రంగు జిగురు అట్టలు, నీలిరంగు జిగురు అట్టలు తామర పురుగుల ఉనికిని గుర్తించడానికి ఉపయోగించవచ్చు అని సూచించారు. అదేవిధంగా పంట విత్తిన 20 రోజులకు ఒకసారి మూడుసార్లు మోనోక్రోటో పాన్ 1:4 నిష్పత్తిలో లేదా ఇమోడో క్లోప్రిడ్ 1:20 నిష్పత్తులో మందులు బొట్టు పెట్టే పద్ధతిలో పూత పూయాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో రైతులు బంటు సాగర్ వెంకటేష్ జి వెంకట్రావు నీలకంఠం శ్రీనివాసులు బంటు నాగయ్య బంటు శ్రీనివాసులు మున్నా సైదులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు విద్యలో కష్టపడి రాణించాలి

**ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూ ,బెల్టు టై బహుమతుల ప్రధానం**
**రిటైర్డ్ టీచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ**



**తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 17 నిజం చెపుతాం**
ఆగస్టు 15 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ టై బెల్ట్ తోపాటు ఆట పాటల్లో గెలుపొందిన విద్యార్థులకు సుమారు ఎనిమిది వేల విలువగల వస్తువులను బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదివి మంచి మార్కులు సాధించినప్పుడే ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ బొంకూరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి..

**తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 17 నిజం చెపుతాం**
తుంగతుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో నిరసన తెలిపిన వైద్య సిబ్బంది. కలకత్తాలోని ట్రైన్ డాక్టర్ పై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన సంఘటనపై యావత్ భారతావని నివ్వెరపోయేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేసిన వైద్య సిబ్బంది...భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి...దేశవ్యాప్తంగా వైద్యుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది ,డిమాండ్ చేశారు



## ప్రభుత్వ భూమినీ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**అనంతగిరి తహాశీల్దార్‌కి వినతిపత్రం అందజేసిన ఖానాపురం మాజీ సర్పంచ్**



**అనంతగిరి ఆగస్టు 17(నిజం చెపుతాం)**
సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 778 లో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు,గత ప్రభుత్వ హయంలో ఈ భూమిలో క్రీడా ప్రాంగ మరియు మెగా పల్లె ప్రకృతి వనం కింద కేటాయించి రెండు వేల మొక్కలు నాటించినారు,కొంత కాలంగా ఈ ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు కన్నేసి కబ్జా చేసి మొక్కలు తొలగించి దున్ని నాటు వేసినారు, ఈ విషయం పై స్థానిక ఖానాపురం సర్పంచ్ జొన్నలగడ్డ.శ్రీనివాసరావు స్పందించి తక్షణమే ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అనంతగిరి తహాశీల్దార్ హిమబిందు కి వినతిపత్రం అందజేశారు

## వెంపటి ప్రాథమిక పాఠశాలలో ముందస్తురాఖీ పౌర్ణమి వేడుకలు

**ఆనందంలో మునిగి తేలిన... విద్యార్థులు**



**తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 17 నిజం చెపుతాం**
రాఖీ పౌర్ణమి వేడుకను పురస్కరించుకొని ముందస్తుగాప్రాథమిక పాఠశాల వెంపటిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ గారు మాట్లాడుతూవిద్యార్థులకురాఖీ పౌర్ణమి పండగ విశిష్టత గురించి తెలియజేసి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని ప్రజలందరిలో సోదర సోదరీ భావాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో ఈ పండగ నిర్వహిస్తున్నామని నీకు నేను రక్ష నాకు నీవు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ నినాదాన్ని ఇస్తూ విద్యార్థులకు దేశభక్తి పెంపొం దిస్తున్నామని..అలాగే కనుమరుగవుతున్న అనుబంధాలు పటిష్టంగా, పదిలంగా కాపాడుకుంటూ సమాజంలో అందరూ కలిసిమెలిసి బతకాలని మరియు చిన్నప్పటినుండే విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలు తెలుపుతూ విద్యాబోధన జరపడం తమ విధానమన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్ ,శీలోజు రమాదేవి,అబ్బగాని మంజుల లు పాల్గొన్నారు

## కలకత్తా వైద్యురాలి హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

**వైద్యులు మరియు వైద్య సిబ్బందిపై దాడులు సరికాదు : డాక్టర్ లక్ష్మీ ప్రసన్న**

**అనంతగిరి,ఆగస్టు 17,నిజం చెపుతాం**
కలకత్తా మెడికల్ కాలేజీలో మహిళా పీజీ వైద్యురాలి పై జరిగిన అత్యాచారం %డ% హత్యను తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం మహిళా విభాగం తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీ ప్రసన్న తెలియజేశారు . ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించేలా, వారికి శిక్ష పడేలా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని , వైద్యులు వైద్య సిబ్బందిపై దాడులు అరికట్టాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులు ఓపి సేవలు నిలిపివేయడం వల్ల ప్రభుత్వ హాస్పిటల్స్ కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ గంగ, ఆరోగ్య కార్యకర్త మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు



## సేవ్ ద సేవియర్స్ సేవ్ ద డాక్టర్స్ సూర్యాపేట లో నినదించిన జూనియర్ డాక్టర్ లు




**సూర్యాపేట్ ఆగస్ట్ 17 నిజం చెపుతాం న్యూస్**
కలకత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారం,దారుణ హత్యను నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూనియర్ డాక్టర్ లు, మెడికోలు గళమెత్తారు.... ప్రాణాలను రక్షించే వైద్యులను రక్షించాలని, డాక్టర్ లకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ మెడికల్ కాలేజ్ నుండి కోర్టు చౌరస్తా వరకు ర్యాలిగా తరలివచ్చి కోర్టు చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ లు మాట్లాడుతూ వైద్యులు పనిచేసే ఆసుపత్రుల వద్ద రక్షణ కల్పించాలని అన్నారు. మహిళలపై అత్యాచారాలు ఆపండి. %జుఅశీబస్త్రష్ట ఱం వఅశీబస్త్రష్ట% అంటూ నినాదాలు చేశారు. మహిళల పై జరుగుతున్న అత్యాచారాలపై పౌర సమాజం స్పందించాలని, మౌనంగా వుంటె మరిన్ని దారుణాలు జరుగుతాయని మహిళా వైద్యులు అన్నారు. మెడికల్ కాలేజ్ ల సంఖ్య పెంచడం కాదు.... రక్షణ పెంచాలని వారు నినదించారు... ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో జూనియర్ డాక్టర్ లు, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ స్టాఫ్, స్థానిక వైద్యులు పాల్గొన్నారు.....

## గ్రామాల్లో నీటి నిల్వలను స్వయంగా తొలగిస్తున్న ఆశా వర్కర్లు



**సూర్యాపేట్ ఆగస్ట్ 17 నిజం చెపుతాం న్యూస్**
విపరీతమైన దోమలతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు, మురికి నీరు, వాటికి తోడు ఇళ్లలో నీటి నిల్వల కారణంగా ఇళ్ళల్లో దోమలు అధిక సంఖ్యలో తయారవుతున్నాయి. ఈ క్రమంలో టేకుమట్ల గ్రామ ఆశా వర్కర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని స్వయంగా తొలగిస్తున్నారు. ప్రతి ఒక్కరూ వారి నివాసం లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు తెలియజేస్తున్నారు.

## శ్రీ శ్రీ మద్దలమ్మ అమ్మవారి దేవాలయంలో 8వ వార్షిక బోనాల మహోత్సవం

**పంచముఖి హనుమాన్ మరియు నవగ్రహాల ప్రతిష్ట, మహా యజ్ఞ కార్యక్రమం**



**చౌటుప్పల్,ఆగస్టు17 (నిజంచెపుతాం)**
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో 8వ వార్షిక బోనాల మహోత్సవ లో భాగంగా శనివారం మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా నూతన పంచముఖ హనుమాన్ మరియు నూతన నవగ్రహాల ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు దేవాలయ అధ్యక్షులు గోసిక స్వామి మాట్లాడుతూ చౌటుప్పల పట్టణంలో మణికంఠ నగర్ లో గత 8 సంవత్సరాలుగా పద్మశాలిల దైవం మధ్యలో బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం దేవాలయంలో నూతనంగా పంచముఖ హనుమాన్ ని ప్రతిష్టించడం జరిగిందన్నారు. చౌటుప్పల్ భక్తులందరూ దర్శించి దైవ కృపకు పాత్రులు కావలసిందిగా కోరుతూ రేపు జరిగే బోనాల కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ బోనాలను సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యదర్శి గోషిక రవి ఉపాధ్యక్షులు గుర్రం నరసింహ,సహాయ కార్యదర్శి గంజి రామచంద్రం,కోశాధికారి జిల్లా నరసింహ గౌరవ సభ్యులు గోశిక రాజేందర్,నల్ల రమేష్ స్వామి బాల్యం చంద్రయ్య,వనం రాజు,కోడి వనిత,వనం జయశ్రీ,గౌరవ సలహాదారులు సత్యనారాయణ, రామలింగం,బడుగు శ్రీరాములు,మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,మాజీ ఎంపీటీసీ గోశిక సుమతీ కరుణాకర్,మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గోశిక నరసింహ,గోశిక అంజయ్య,భాస్కర్, కృష్ణ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలపై రెవెన్యూ అధికారుల దాడులు




**చింతపల్లి ఆగస్టు 17 నిజం చెపుతాం**
చింతపల్లి మండల పరిధిలోని వర్గాల గ్రామంలో రేషన్ దుకాణం తనిఖీ చేస్తున్న రెవెన్యూ అధికారులు చింతపల్లి. మండలంలోని రేషన్ దుకాణాలలో జోరుగా సాగుతున్న రేషన్ బియ్యం దందాపై శనివారం జోరుగా రేషన్ బియ్యం అనే శీర్షికకు స్పందించిన దేవరకొండ డిటిసిఎస్ శ్రీనివాస్ పెద్దవూర డిటిసిఎస్ ముక్తార్ ఆర్ఐసిఎస్ సైదులు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రేషన్ దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలోని రెండు రేషన్ దుకాణాలతో పాటు వర్మాల గడియ గౌరారం నసర్లపల్లి ప్రభుత్వ చౌక ధరల దుకాణాలలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్క తోవ పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వం నిరుపేదలకు అందించే రేషన్ సరఫరాలో డీలర్లు ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రజలకునేరుగా అందించాలన్నారు.రేషన్ దుకాణదారులు ప్రభుత్వ నిబంధనాల ప్రకారం సమయపాలన పాటించి దుకాణాలు తెరవాలని అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు..

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత.

**తుర్కపల్లి, ఆగస్టు 17(నిజం చెపుతాం) :**
తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన గడిపె నర్సయ్య మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు శనివారం బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలేటి శ్రీశైలం, శాగ రాములు, కిషన్, సత్తయ్య, బాల్ రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన పరస బోయిన నరసింహ్మా



**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 17(నిజంచెపుతాం):**
సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలో పెట్టుగళ్ళ మీసాలు రాములు మరణించారు. ఈ విషయం తెలుసుకున్నకాంగ్రెస్ పార్టీ నాయకులుపరసబోయిన నరసింహ్మా మృతుని కుటుంబానికి5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చిల్లాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి జలంధర్, నారాయణపురం మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెరుగు యాదగిరి, పెట్టుగల శేఖర్, చిల్లాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మునుగోడును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు

### మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 17 (నిజం చెపుతాం)**
:మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నాడని తెలంగాణలో శక్తివంతమైన నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ ప్రభుత్వ నాయకత్వంలో తమదైన ముద్ర వేశారని,మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ ఫారెస్ట్ భూముల్లో బోర్లు వేస్తే కేసులు నమోదు చేస్తాం

### ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శంకర్ నాయక్



**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 17(నిజం చెపుతాం):**
సంస్థాన్ నారాయణపురం రాచకొండ ప్రాంతంలోని ఫారెస్ట్ భూముల్లో బోర్లు వేయడం గానీ జెసిబి తో చదను చేయడం గాని చేస్తే అటవీ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి అట్టి వాహనాలను సీజ్ చేస్తామని ప్రజలు కూడా సహకరించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శంకర్ నాయక్ తెలిపారు.

## ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యుల నిరసన



**ఆలేరు ఆగస్టు 17 (నిజం చెపుతాం)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద దేశంలో వైద్య విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలు డాక్టర్లపై జరుగుతున్న దాడులపై నిరసనగా శనివారం నాడు డాక్టర్ల నిరసన వ్యక్తం చేశారు. కొలకత్తా వైద్యురాలి అత్యాచార ఘటనకు నిరసనగా ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ,హత్యకు గురైన మహిళా డాక్టర్ మృతికి న్యాయం చేయాలని వైద్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.స్వప్న రాథోడ్ సూపర్డెంట్, డాక్టర్ ఎ.రహీం, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ స్వప్న, హెడ్ నర్సు ఊర్మిళ,మంజుల,స్టాఫ్ నర్సులు ఎస్వి సుజాత,కవిత,ఏఎన్ఎంలు అనిత,నీరజ,ఫార్మసిస్ట్ మమత,జూనియర్ అసిస్టెంట్ గణేష్ పాల్గొన్నారు.

## డాక్టర్ పై అత్యాచారం, హత్య చేసిన నిందితులకు ఉరిశిక్ష విధించాలి

### పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు సిద్ధం రాజు ముదిరాజ్



**మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 17(నిజం చెపుతాం).**
మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ పట్టణ బీసీ సంఘం అధ్యక్షులుసిద్ధం రాజు ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొలకత్తా లోని ఆర్జె మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ అత్యాచారం,హత్య బాధాకరమని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో మమతా బెనర్జీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. కేసును సిబిఐ కి బదిలీ చేయడానికి చాలా రోజులు ఆలస్యం చేశారని దీనికి కారకులైన వారికి వెంటనే ఉరి శిక్ష వెయ్యాలని డిమాండ్ చేశారు

## కోదండరాం ఎమ్మెల్సీగా ఎన్నిక స్వీట్లు పంచి సంబరాలు

**మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 17 (నిజం చెపుతాం)**
తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం గారు శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల నల్గొండ జిల్లా తెలంగాణ జన సమితి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వర యాదవ్, జిల్లా కార్యదర్శి లావూరి క్రాంతి కుమార్, మరియు ఇతర నాయకులు స్థానిక అమరవీరుల స్థూపం దగ్గర స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. తమ ప్రసంగంలో, నాయకులు కోదండరాం గారి దిశగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను మలిదశ ఉద్యమంలో ప్రజల వద్దకు చేర్చిన విధానం, శాంతియుత మార్గంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన పనితీరును కొనియాడారు. కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి రావడం ఉద్యమకారులను గుర్తించినట్టేనని పేర్కొన్నారు. అంతేకాక, విద్యా శాఖ మీద ఆయనకు ఉన్న పట్టుని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో మంత్రిగా అవకాశం ఇస్తే, పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సంస్కరణలు అందిస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు సైదా నాయక్, ప్రకాష్ నాయుడు, యాదవ సంఘం మిర్యాలగూడ డివిజన్ నాయకులు చేగొండి మురళి యాదవ్, కెపి రాజు యాదవ్, బీసీ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, మంగునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు




**ఆలేరు ఆగస్టు 17 (నిజం చెపుతాం)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెం గ్రామం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఎన్నో సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ కావాలనే కోరికను పూర్తి చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సాయి గూడెం గ్రామ ప్రజల చిరకాల కోరికను పూర్తి చేసి నందుకు గాను వారు ఆకర్షితులు అయ్యి టిఆర్ఎస్ పార్టీ మరియు వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.రాబోయే కొత్తగా ఎన్నుకోబడ్డ సాయి గూడెం గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తగా చేయనివారు తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో మైల శ్రీశైలం,భీమగాని వెంకటేష్,యాదల్లి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి,ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎ.ఎజాస్,మహిళ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ,వెంకట స్వామి,కట్టే గోమ్ముల సాగర్ రెడ్డి,చింతల పాణి సునీత శ్రీనివాస్ రెడ్డి,వల్లెపు ఉప్పలయ్య,సాయి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్,జ్ఞానేందర్,ప్రభు,బొడ్డు మల్లేష్,ఉపేందర్,కృష్ణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి సేవలు నిలిపి విధుల బహిష్కరణ



**రాజపేట,ఆగస్టు17(నిజంచెపుతాం)**
రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం డాక్టర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది విధులను బహిష్కరించారు. బెంగాల్ జూనియర్ డాక్టర్ హత్య, అత్యాచారం నిరసనగా ఓపీ సేవలను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఉద్యోగులు ఉన్నారు.

## పులుకూరి వెంకటేశ్వర్లుకు నల్లమోతు భాస్కర్ రావు నివాళులు



**మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 17 (నిజం చెపుతాం)**
అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన పులుకూరి వెంకటేశ్వర్లు గారు వృద్ధాప్యంలో ఈరోజు తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న లిమాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారులి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్శనలో ఆయన వెంట తాజా లిమాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, నాయకులు కొనకంచి సత్యనారాయణలి మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ట్రినిటీ హైస్కూల్లో రక్షాబంధన్ సంబరాలు



**చౌటుప్పల్,ఆగస్టు17 (నిజంచెపుతాం):**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో శనివారం విద్యార్థినీ విద్యార్థులు రక్షాబంధన్ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మరియు చైర్మన్ కేవిబి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల మధ్య అనుబంధానికి రక్షాబంధకు ప్రత్యేకమైన చరిత్ర ఉందని,అన్నా చెల్లెల మధ్య రక్షాబంధన్ ఒక మంచి సోదర భావాన్ని పెంపొందిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని హత్యకు నిరసనగా చౌటుప్పల్ పి హెచ్ సి నుండి గాంధీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించిన వైద్యులు, వైద్యసిబ్బంది

**చౌటుప్పల్,ఆగస్టు17 (నిజంచెపుతాం):**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో పల్మనాలజీ డాక్టర్ మౌమితదేవ్ నాథ్ ను ఈనెల 9న అతి క్రూరంగా మానభంగం చేసి,హత్య చేసిన వారిపై ప్రభుత్వము తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలు ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబ సభ్యులకు మద్దతుగా చౌటుప్పల్ సామాజిక ఆరోగ్య కేంద్రం తరపున వైద్యులు మరియు వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి కమ్యూనిటీ సెంటర్ నుండి గాంధీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ కమ్యూనిటీలు సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ అలివేలు మాట్లాడుతూ.. డాక్టర్లపైన,విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బంది పైన జరుగుతున్న దాడులు అమానుషమని చట్ట వ్యతిరేకమని వైద్యులు వైద్య సిబ్బంది కూడా సమాజంలో భాగమే అని వారి పట్ల వ్యతిరేక భావన ఉండకూడదని, ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా దాడులు చేసినట్లయితే వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించి,కఠినమైన చట్టాలు తేవాలని వైద్యులకి,వైద్య సిబ్బందికి 24 గంటల రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్,జూనియర్ డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.




## రెండు లక్షల రుణమాఫీపై అధికార పార్టీలోనూ అసంతృప్తి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్



**రాజపేట,ఆగస్టు 17(నిజంచెపుతాం)**
ప్రభుత్వం అమలు చేసిన రెండు లక్షల రైతు రుణమాఫీ విషయంలో అధికార పార్టీ వారు కూడా అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆరోపించారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నమ్మకంతో ఓటేసిన రైతులు,అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నాయకులూ కూడా రెండు లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెప్పిందొకటి చేసిందొకటి అన్నట్లుగా ఉందంటున్నారు. మండలంలోని పలు గ్రామాలలోని రైతులు రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఫోన్ చేసి రెండు లక్షల రుణమాఫీతో తమను మోసం చేశారని నిలదీస్తున్నట్లు తిరుమలేష్ చెప్పారు. ఇప్పటికైనా రెండు లక్షల రుణమాఫీపై న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన ఇంజ మహేష్



**రాజపేట, ఆగస్టు17(నిజంచెపుతాం)**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను హైదరాబాదులోని డిడి కాలనీలో శనివారం ఎం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ రిజర్వేషన్లు సాధించినందుకు మందకృష్ణ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ మెడల్ ను సాధించిన కాట్రగడ్డ శ్రీనివాసును ఘనంగా సత్కరించిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను



**చౌటుప్పల్,ఆగస్టు17 (నిజంచెపుతాం):**
చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ గోల్కొండ కోటలో జరిగిన 78వ స్వాతంత్ర్య వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ ను స్వీకరించినారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాసులు శనివారం మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీను మాట్లాడుతూ.. వృత్తినే దైవంగా బావించి వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడం ద్వారా ఈ గుర్తింపు వచ్చిందని,భవిష్యత్తు లో మరెన్నో గుర్తింపులు రావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నందు,ముషీర్, శంకర్,సిద్ధు,భరత్, స్వామి,కుమార్,అశోక్ తదితరులు కాట్రగడ్డ శ్రీనివాస్ నివాసంలో ఆయనకు ఆత్మీయ సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి రేషన్ డీలర్ల సమావేశ ఆహ్వానం



**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 17 (నిజం చెపుతాం):**
తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మాత్యులు శ్రీ కోమటి వెంక రెడ్డి,ని ఈ నెల 27పటాన్ చెరువులోని జి ఎం ఆర్ గార్డెన్స్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్రలో ఉన్నటువంటి 17200 మంది రేషన్ డీలర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా రావలసిందిగా జిల్లా అధ్యక్షుడు ఎలాగల రాజయ్య ఆహ్వానం అందజేశారు. గత శాసనసభ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విధంగా ప్రతి రేషన్ డీలర్ కు 5,000 ఐదు వేల రూపాయలు గౌరవేతనం 300 మూడు వందల రూపాయలు కమిషన్ ఇప్పించేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రాప్యాక రమేష్,కృష్ణారెడ్డి, భువనగిరి మార్కెట్ మాజీ చైర్మన్,పిసిసి కార్యదర్శి ప్రమోద్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్ ప్రదీప్,తదితరులు ల్గొన్నారు.

## ఇండియన్ పోలీస్ మెడల్ ను సాధించిన ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాసులు ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చౌటుప్పల్,ఆగస్టు17 (నిజంచెపుతాం)**
చౌటుప్పల్ మున్సిపల్ పట్టణంలో ట్రాఫిక్ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కాట్రగడ్డ శ్రీనివాస్ కు ఇండియన్ పోలీస్ మెడలను గోల్కొండ కోటలో జరిగిన 78వ స్వాతంత్ర వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. కాట్రగడ్డ శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరానికి గాను ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్ష వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల మున్సిపల్ పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ వార్డ్ మెంబర్ ఎస్కే జానీ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్చం సత్యం,ఓబిసి మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆవుల యేసు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఎజాస్ పాషా,షాది ఖానామాజీ చైర్మన్, ఆర్.టి.ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఆంజనేయ చారి,ఐఎన్టియుసి మున్సిపల్ అధ్యక్షులు ఎండి వసీం,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊదరి యాదయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజు, రాంబాబు,ఆమీర్, గొడుగు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన దబ్బటి శేఖర్



**చౌటుప్పల్,ఆగస్టు17 (నిజంచెపుతాం):**
చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కాట్రగడ్డ శ్రీనివాస్ ఇండియన్ పోలీస్ మెడల్ ను గోల్కొండ కోటలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ శ్రీనివాస్ నివాసంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువన జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తన వృత్తినే దైవంగా భావించి ప్రజలలో మంచి పేరు సంపాదించుకున్నారని,ఇండియన్ పోలీస్ మెడల్ రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. భవిష్యత్తులో ఏఎస్ఐ శ్రీనివాస్ ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## అనంత జిల్లా లో 1760.2 మి. మీ వర్షపాతం



**నిజం చెపుతాం అనంతపురం టౌన్ రిపోర్టర్ ఆగష్టు 17**
శుక్రవారం రాత్రి అనంతపురం జిల్లా లో 1760.2 మి. మీ వర్షపాతం నమోదయినట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అశోక్ కుమార్ తెలిపారు. అనంతపురంలో 60.4,పుట్లూరు 138.8,ఆత్మకూరు 88.2, బుక్కరాయసముద్రం 88.0, రాప్తాడు 86.4, శి%శీ%గనమల 85.4, యాడికి 82.0, కళ్యాణదుర్గం 75.4, నార్పల 70.8, పామిడి 69.4,ఎల్లనూరు 56.8, బ్రహ్మసముద్రం 53.2, గార్లదిన్నె 46.8, కుందుర్పి 43.06 మి. మీ వర్షపాతం నమోదయింది.

## ఎరిక్షన్ బాబుపై ఆరోపణలు అవాస్తవం.



**(పుల్లలచెరువు ఆగస్టు 17)**
ఎరిక్షన్ బాబుపై ఆరోపణలు అవాస్తవమని పుల్లలచెరువు టీడీపీ నాయకులు ఎమ్ పిటిసి సభ్యులు మేడికొండ. రాధాకృష్ణ అన్నారు. శనివారం సాక్షి దినపత్రికలో ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబుపై ప్రచురితమైన కథనాన్ని వారు తీవ్రంగా ఖండించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో సమావేశంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా నిజాయితీగా పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పనిచేస్తున్న ఎరిక్షన్ బాబుపై పోలీస్ శాఖ అధికారుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన కథనం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఇది పూర్తిగా అసత్యపు ప్రచారమని అన్నారు. ఆ పత్రికకు విశ్వసనీయత,విలువలేవని దుయ్యబట్టారు. పత్రికలు నిజాన్ని ప్రచురించాలి తప్ప ఎలాంటి అసత్యపు కథనాలు ప్రచురించి పత్రికా విలువలను కోల్పోవద్దని వారు హితవు పలికారు.ఎరిక్షన్ బాబు పార్టీ కార్యకర్త స్థాయి నుండి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరించి అధినేత వద్ద మంచి పేరు సంపాదించుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఎర్రగొండపాలెం ఇన్చార్జిగా గత ఎన్నికల్లో అన్ని వర్గాల మన్ననలు పొంది వైసిపి అభ్యర్థి గెలిచినప్పటికీ నైతికంగా ఎరిక్షన్ బాబు గెలిచినట్లు పని చేసాడని వారన్నారు.వాస్తవాలను తెలుసుకొని కథనాలు రాస్తే మంచిదని వారన్నారు.సమావేశంలో పుల్లలచెరువు సర్పంచ్ బడిపాటి ఓబులేష్,గజ్వేల్లి భాస్కరరావు,కొలుకులూరి కుమారస్వామి,బడిపాటి ఆంజనేయులు,పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పారిశుద్ధ్య వాహనాలు మూలన పడేశారు..





**నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి) 17- ఆగష్టు**
గుంటూరు జిల్లా ప్రజారోగ్యం దృష్ట్యా గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి పొన్నూరు మున్సిపాలిటీకి 6ఈ ఆటోలు అందజేసింది. అప్పటినుంచి ఆటోవాహనాలను అధికారులు చిన్నచిన్న సాంకేతిక కారణాలు చూపించి మూలాన పడేశారు. చెత్త వ్యర్థాలను తరలించే కంపాక్టర్ ను కూడా షెడ్డులో పడేశారు. దీంతో పట్టణంలో చెత్త వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యంవీడి వాహనాలను వాడుకలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## పశ్చిమ బెంగాల్ ఘటనపై పొన్నూరులో వైద్యులు నిరసన ర్యాలీ



**నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 17- ఆగస్ట్**
గుంటూరు జిల్లా పశ్చిమబెంగాల్ లోని ఆర్ జి కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసనగా ఐఎంఏ పిలుపుమేరకు శనివారం పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వైద్యశాలల డాక్టర్లు, సిబ్బంది నిరసన ర్యాలీ ప్రదర్శించారు. ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రేష్మ మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, ఇటువంటి ఘటనలపై ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు.

## రేపు అనంతపురంలో కామ్రేడ్ రమణ సంస్మరణ సభ.



**నిజం చెపుతాం అనంతపురం టౌన్ రిపోర్టర్ ఆగష్టు 17**
అనంతపురంలో రేపు కామ్రేడ్ ఎంవి రమణ సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10:30 గంటలకు అనంతపురంలోని లలిత కళా పరిషత్ నందు సభ జరుగుతుందన్నారు. సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ,రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,కార్యవర్గ సభ్యుడు జగదీష్,రామచంద్రయ్య హాజరవుతున్నారు

## నూతన బోధనా పద్ధతులను అమలు చేయాలి

**బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం**

**పార్వతీపురం ఆగష్టు 17(నిజం చెపుతాం ప్రతినిధి) :**
స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో అవగాహన చేసుకున్న నూతన బోధనా పద్ధతులను తరగతి గదిలో అమలు చేయాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు.
శనివారం ఆయన అరసాడ స్కూల్ కాంప్లెక్స్ ను సందర్శించారు. స్కూల్ కాంప్లెక్స్ జరుగుతున్నటువంటి విధానాన్ని, ఉపాధ్యాయులు ఎంతవరకు అవగాహన చేసుకున్నారనే అంశాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు చక్కగా వినియోగించుకోవాలని, నూతన విద్యా విధానాలను అవగాహన చేసుకుని విద్యార్థులకు ఉపయోగకరమైన విధంగా బోధన చేసేందుకు పాఠశాలల్లో కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఉద్బోధించారు. ప్రతి ఉపాధ్యాయుడు టీచర్స్ డైరీ, లెస్సన్ ప్లాన్స్ తయారు చేసుకోవాలన్నారు. తరగతి గదిలో టిఎల్ఎం ను వినియోగించి బోధన చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సీహెచ్ రమణ, రిసోర్స్ పర్సన్ శంబంగి వెంకటేష్ , సిఆర్ఎంటి వైకుంఠ రావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు వద్దు.. చదువే ముద్దు

**జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ**



**పార్వతీపురం, ఆగష్టు 17(నిజం చెపుతాం ప్రతినిధి) :**
బాల్య వివాహాలు వద్దు.. చదువే ముద్దు అని జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ అన్నారు. శనివారం పార్వతీపురంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల సంరక్షణ విభాగం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధకం చట్టం 2006 ప్రకారం అమ్మాయి వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు లోపు పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన లేదా పెళ్లి చేసిన లక్ష రూపాయలు జరీమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు వలన కలిగే ఆరోగ్య. ఆర్థిక, సామాజిక అనారోగ్యాలను తెలిపారు.ఆరోగ్య పరంగా అనేక నష్టాలు కలుగుతాయని చెప్పారు. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే ఆ గ్రామంలో మహిళా సంరక్షణ కార్యదర్శి ( మహిళా పోలీస్)కి లేదా పిల్లల సహాయ వాణి టోల్ ఫ్రీ నెంబర్ 1098 తెలియజేయాలని కోరారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ యన్ . ప్రసాద రావు మాట్లాడుతూ కౌమార దశలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారం గురుంచి, చెడు స్పర్శ, మంచి స్పర్శ గురించి అవగాహ కల్పించారు.ఈ కార్యక్రమములో ఒ. ఆర్ .డబ్లుయ్ ఆర్ . హరికృష్ణ, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## చనిపోయిన ఉపాద్యాయుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం



**పార్వతీపురం, ఆగష్టు 17(నిజం చెపుతాం ప్రతినిధి) :**
పాచిపెంట మండలంలో రాయిమాను వాగుదాటుతూ చనిపోయిన ఉపాద్యాయుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి తెలిపారు. ఈ సంఘటనలో పాచిపెంట మండలంలోని కొటికిపెంటలో ఏకలవ్య పాఠశాలలో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న హర్యానా రాష్ట్రానికి చెందిన మహేష్, ఉపాద్యాయురాలు ఆర్తి మరణించారని తెలిపారు. వాగు దాటవద్దని స్థానికులు హెచ్చరించినప్పటికి బాషా సమస్యవలన అర్థం చేసుకోకపోవడంతో దురటన జరిగిందన్నారు. సంఘటన జరిగిన వెంటనే అధికారయంత్రాగాన్ని అప్రమత్తం చేసామని, స్థానిక తహశీల్దారు, పోలీసులు వెంటనే స్పందించి దురటన జరిగిన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారని, నిన్న సాయంత్రమే ఉపాద్యాయురాలు మృతదేహం లభ్యంకాగా ఈరోజు ఉదయం వార్డెన్ మహేష్ మృతదేహం కనుకొని పోర్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారి ఆదేశాలమేరకు కుటుంబ సభ్యులతో మాట్లాడటం జరిగిందని, వారి కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసినట్లు తెలిపారు. ఉపాద్యాయుల మృతదేహాలను గౌరవప్రదంగా తరలించుటకు ఏర్పాట్లుచేయవలసినదిగా ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం విమానం ద్వారా వారి రాష్ట్రానికి తరలించుటకు ఏర్పాట్లు చేసామని మంత్రి తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ అన్ని చర్యలు చేపట్టారని ఆమె పేర్కొన్నారు.

## తాగునీటి సమస్యల పరిష్కారం పై దృష్టి సారించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం ఆగష్టు 17,(నిజం చెపుతాం ప్రతినిధి) :**
పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి అందించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. శనివారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తోటపల్లి వద్ద నాగావళి నదిలోని ఇన్ ఫిల్టరేషన్ బావులు బూస్టర్ పంప్ హౌస్ తదితర వాటిని పరిశీలించారు.రంగు నీరు ఎందుకు సరఫరా అవుతుందో పరిశీలించారు. పట్టణ ప్రజలకు ఎదురవుతున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పెదవలస గ్రామ పంచాయతీలో “కాలనీ వీధిలో డ్రైనేజీ పూడిక తీయించిన ” స్థానిక నాయకులు



**నిజం న్యూస్ గూడెం కొత్తవీధి న్యూస్ అల్లూరి జిల్లా**
అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం, పెదవలస గ్రామ పంచాయతీ పరిధిలో గల కాలనీ వీధిలో “స్థానిక పంచాయతీ కార్యదర్శి వారి చొరవతో ” ఈ డ్రైనేజీ పూడిక పనులు నిర్వహించడం జరిగింది. వర్షాల కారణంగా డ్రైనేజీలు పూర్తిగా స్టోరేజ్ అవ్వడంతో మురికి నీరు బయటికి వెళ్లే ఆస్కారం లేక రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న కారణంగా అ పరిధిలో గల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని స్థానిక వైస్. సర్పంచ్ కుమారి వారు, సర్పంచ్ పి.కృష్ణవంశీ వారి దృష్టిలో పెట్టగా తక్షణమే స్పందించి స్థానిక ప్రజల పరిరక్షణకై పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ చొరవతో గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా భావించి “ గ్రామ పంచాయతీ జనరల్ ఫన్ నిధులతో ” ఈ పూడిక తీత పనులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు, కంకిపాటి శ్రీరాములు గారు, ఎల్ .రమేష్ గారు, పర్యవేక్షిస్తూ ఆ పరిధిలో ఉన్నటువంటి ప్రజలకు భరోసా కల్పించారు.

## పత్రికలు “పత్రిక పాత్రికేయులు” సమాజానికి “నిష్పక్షపాత” సేవకులు!



**నిజం న్యూస్ గూడెం కొత్తవీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా**
సమాజంలో పత్రికలు పత్రిక విలేకరులు నిష్పక్షపాత సేవకులని గూడెం కొత్త వీధి సీఐ అప్పలనాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీయుడబ్ల్యూజే 67వ వార్షికోత్సవం సందర్భంగా గూడెం కొత్త వీధి పత్రిక విలేకరులు సమక్షంలో సీఐ అప్పలనాయుడు ఎస్ఐ అప్పల సూరి ఆధ్వర్యంలో గూడెం కొత్త వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు పాలు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ అప్పలనాయుడు మాట్లాడుతూ. పత్రిక విలేకరులు ఇలా సమాజ సేవలో పాల్గొనడం అధికారులుగా తమను కదిలిస్తుందని పోలీసు అధికారిగా మారుమూల ప్రాంతాలలో తాము చేస్తున్న సేవలు గిరిజన ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తూ ఉంటాయని అలాగే మండల కేంద్రంలో పాత్రికేయులు అందరూ ఇటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తమ వంతు బాధ్యతగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇటువంటి మహోత్తరమైన కార్యక్రమంలో తమ ద్వారా రోగులకు పాలు రొట్టెలు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సై అప్పలసూరి మాట్లాడుతూ మండలంలో పత్రికా విలేకరులు అందరూ కలిసి ఇటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాల్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఎస్సై అప్పలసూరి. లక్ష్మణ్ (ఈనాడు) విజయ్ (వార్త) ఎస్ రమణ (ప్రజా ప్రతిభ) రామ్మోహన్ (సాక్షి) ధారబాబు (ఆంధ్రజ్యోతి) లక్ష్మణ్ (ఆంధ్రప్రభ) చంటిబాబు (పెన్ పవర్) శివ (మనం )రాజు (ఉత్తరప్రభ) హనుమంతు (విశాలాంధ్ర) లక్ష్మణ్ 24 న్యూస్ రాజ్ కుమార్ (నిజం చెబుదాం) తారక రాజు (ఆర్టిఐ న్యూస్) చిన్నారావు (జన స్వరం) గిరి (ఉత్తరప్రభ) పత్రికల్లో పనిచేస్తున్న విలేకరులు పాల్గొన్నారు.

## మంచి నీటి కష్టాలు



**నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా**
గూడెం కొత్త విధి మండలం సంకాడ పంచాయతీ జరుమూరు గ్రామ పెట్ల మాడి వీధి లో తప్పని మంచినీటి కష్టాలు గతంలో వీధి కులాయిలు నిర్మించిన అప్పటికి రోడ్డు విస్తీర్ణం పెరగడంతో హైవే లైన్ పని నిమిత్తం పైపులైన్లు ధ్వంసం అయ్యాయని అందువల్ల ఒకే ఫైప్ లో నీళ్లు అందుబాటులో ఉండడం వల్ల నీటి కోసం మహిళలు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు తక్షణమే ప్రభుత్వం అధికారులు అయిన ప్రజా ప్రతినిధులైన తక్షణమే స్పందించి నీటి కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరారు

## ఈనెల 20నుండి24 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు: కమిషనర్ అహ్మద్



**నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)17- ఆగస్ట్**
గుంటూరు జిల్లా పురపాలక సంఘంలో ఉన్న 17 సచివాలయాల పరిధిలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ శనివారం మీడియాకు తెలిపారు. ప్రత్యేక కేంద్రాలలో ఆధార్ లో మార్పులు, చేర్పులు, కొత్త కార్డు నమోదు తదితర సర్వీసులు అందించబడునని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు కేంద్రాలు పనిచేస్తాయని వెల్లడించారు.

## సప్పర్ల బాలుర ఆశ్రమ పాఠశాల పెరెంట్స్ కమిటీ చైర్మన్, వైస్,ఎన్నిక ఏకీగ్రీవంగా జరిగింది.



**నిజం న్యూస్ గూడెం కొత్త వీధి అల్లూరి సీతారామ రాజు జిల్లా**
అల్లూరి సీతారామరాజు జిల్లా జికెవీది మండలం సప్పర్ల బాలుర ఆశ్రమ పాఠశాలల్లో పెరెంట్స్, ఎన్నికల్లో,జంత్రంగి చిట్టిబాబు, చైర్మన్ గా, పూజారి నారాయణ వైఎస్ చైర్మన్ గా, పిల్లలు తల్లిదండ్రులు ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈసమావేశనికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా చైర్మన్ జంత్రంగి చిట్టిబాబు మాట్లాడుతూ, మిమ్మల్ని, చైర్మన్ లుగా ఎన్నుకున్న తల్లిదండ్రులకు దన్యవాదాలు తెలిపారు.చిట్టిబాబు విలేకరులకు పత్రిక ప్రకటన ద్వారా సప్పర్ల స్కూల్లో, ప్రధాన సమస్యలు,అసం పూర్తిగా, ఉన్న పరహరిగోడ, మంచినీరు, పిల్లలకు సరిపడ్డ, రూమ్స్, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు.

## జికె వీధి లో ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..












**నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవిది మండలంలో ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పలు సేవ కార్యక్రమంలో జి కే వీధి సిఐ అప్పలనాయుడు ఎస్ఐ అప్పలసూరి పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినవారు జి కే వీధి మీడియా బృందం..

## ఉన్మాదులపై ఉక్కు పాదం మోపే విధంగా చట్టాలు ఉండాలి




బోనకల్, ఆగస్టు 17. నిజం చెపుతాం. పశ్చిమబెంగాల్ రాష్ట కోల్‌కతా ఆర్ జి కర్ వైద్య కళాశాలలో జరిగిన వైద్య పీజీ విద్యార్థి మోహిత పై జరిగిన అత్యాచారం. హత్యపై తెలంగాణ ప్రజా వైద్య ఆరోగ్య ఉద్యోగులు బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిరసన కార్యక్రమం తెలియజేస్తూ, ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు , వైద్య సిబ్బంది ఈ సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వెంటనే బాధ్యత కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుల పై ఇలాంటి అత్యాకాండ కు పాల్పడిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా శారీరక ఉన్మాదులపై ఉక్కు పాదం మోపే విధంగా చట్టాలు ఉండాలని వైద్య సిబ్బంది నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, పిడిఎంఒ. డాక్టర్ కావ్య పిడిఎంఒ. దానయ్య హెల్త్ సూపర్వైజర్. నర్సింగ్ ఆఫీసర్ ఉదయ్ శ్రీ. ఫార్మసిస్ట్ ప్రాథాలత ఏఎన్ఎం సరస్వతి పాల్గొన్నారు

## యూత్ ఫర్ సేవా ఆద్వర్యంలో దుస్తులు పంపిణీ



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 17(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని సుందరయ్యనగర్, టి. కొత్తగూడెం గ్రామాలలోని బడి పిల్లలకు యూత్ ఫర్ సేవా ఆద్వర్యంలో శనివారం నాడు దుస్తులు, బ్యాగులు, నోట్ బుక్స్, పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పినపాక మండలాధ్యక్షుడు ధూళిపూడి శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ సేవా కార్యక్రమంలో బాగంగా బడి పిల్లలకు దుస్తులు , బ్యాగులు, పుస్తకాలు వంటి సామాగ్రిని అందజేసిన యూత్ ఫర్ సేవా సభ్యులను అభినందించారు. యువతరం దేశభక్తిలోను , సేవా గుణంలోనూ ముందుండాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ పొలాస మల్లికార్జున్, పోడుల రాజు, హర్షవర్ధన్ ,అవినాష్, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జై గణేష భక్తి సమితి తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు రాష్ట్ర యువజన నియామక కమిటీ సభ్యునిగా గార శ్రవణ్ కుమార్



శేరిలింగంపల్లి, 17 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు రాష్ట్ర యువజన నియామక కమిటీ సభ్యునిగా గార శ్రవణ్ కుమార్ ని జై గణేశ భక్తి సమితి జె.జీ.బీ.ఎస్.టీ ఫౌండర్ మరియు అధ్యక్షులు జైన్ కుమార్ చారి, జాతీయ ప్రధాన కార్యదర్శి సి.జగదీష్ ,రాష్ట్ర వైస్ చైర్మన్ తల్లారి నవీన్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి దేవి మరియు మహేష్ చారి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సంతోష్ ,రాజేష్ , రాష్ట్ర సోషల్ మీడియా ఇంఛార్జి జగదీష్ పటేల్ నియమించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, మట్టి విగ్రహాలని పూజించి పర్యావరణాన్ని కాపాడుతూ తెలుగు సాంస్కృతిక సంప్రదాయాలను రక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అలాగే ప్రజలలో భక్తి భావాన్ని పెంపొందించడానికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. జే జి బి ఎస్ టి ఫౌండర్ వ్యవస్థాపక అధ్యక్షులు , చైర్మన్లు కు, రాష్ట్ర టీం మరియు రంగారెడ్డి జిల్లా పెద్దలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గం టీం సభ్యులు అందరికీ ధన్యవాదములు.

## వైద్యులపై అత్యాచారాలు, అరాచకాలను అరికట్టాలి




**- మహేశ్వరం మెడికల్ అసోసియేషన్ సభ్యులు.**

మహేశ్వరం, ఆగస్టు 17 నిజం, న్యూస్ ప్రతినిధి:కలకత్తాలోని వైద్య డాక్టర్ మౌమి త దే బ్ నాథ్ పై అత్యాచారం చేసి గ్యాంగ్ రేప్ కు పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మహేశ్వరం మెడికల్ అసోసియేషన్ సభ్యులు శనివారం ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. శనివారం మహేశ్వరం మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహేశ్వరం మండల కేంద్రంలో వైద్యులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ సభ్యులు వైద్యురాలికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. రోజురోజుకు డాక్టర్లు, మహిళలు, ఉద్యోగుల పైన దాడులు మితిమీరిపోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణమే దోషులను పట్టుకుని వారికి చట్టపరంగా తగిన శిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు. వైద్యులపై ఉద్యోగులపై మహిళలపై నిర్లక్ష్యంగా వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అమీర్, సంపత్, రవి, రజిత, రఫీ యుద్దీన్ మహేశ్వరం వైద్యులు, నర్సులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీజీ విద్యార్థినిపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- రాష్ట్ర దళిత సేన మహిళా అధ్యక్షురాలు రెడ్డి మల్ల పార్వతి.**



మహేశ్వరం, ఆగస్టు 17 నిజం, న్యూస్ ప్రతినిధి:పశ్చిమ బెంగాల్లో పీజీ వి విద్యార్థిని పై అత్యాచారం చేసి, అంత మొందించిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని దళిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రెడ్డి మల్ల పార్వతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ మౌమిత దేబ్ నాథ్ ఆర్ జి కార్ హాస్పిటల్ లో చె స్ట్ మెడిసిన్ లో పీజీ చదువుకుంటుందని ఆమె తెలిపారు. తన వార్డు నుండి విశ్రాంతి తీసుకోవడం కోసం డాక్టర్ రూమ్ కు వెళ్ళిందని ఆమె అన్నారు. తర్వాత కొన్ని గంటలకే పలు గాయాలతో శవమై కనిపించడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. పోస్టుమార్టం రిపోర్టులో ఉన్న సమాచారం కూడా కన్నీళ్లు తెప్పించే విధంగా ఉందని ఆమె తెలిపారు. మాట్లాడడానికి వీలు లేకుండా ఆమె శరీరపు అవయవాలపై అనేక గాయాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. గ్యాంగ్ రేప్ చేసి శరీరాన్ని ఛిద్రం చేసిన ఆనవాళ్లు ఉన్నాయని ఆమె అనుమానం వ్యక్తపరిచారు. ఒక మెడికల్ కాలేజీలో ఇంత దారుణం జరుగుతే ఇంతవరకు ఆ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడంపై ఆమె అనుమానం వ్యక్తపరుస్తున్నారు. జరిగిన అన్యాయంపై డాక్టర్లు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న ఇంతవరకు న్యాయం జరగలేదని ఆమె తెలిపారు. మహిళలపై అత్యాచారాలు, హత్యల వెనుక ఒక భారీ కుట్ర దాగి ఉందని ఆమె ఆందోళన వ్యక్తపరిచారు. ఒక భయంకరమైన పైశాచిక సంఘటన దేశాన్ని మొత్తం కుదిపేస్తుందని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి దుండగులను పట్టుకొని అతి కిరాతకంగా వారిని అంతమొందించాలని ఆమె డిమాండ్ చేశారు. అక్కడ జరిగిన అవమానానికి దేశం మొత్తం నలుమూలల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె మహిళా సమాజానికి పిలుపునిచ్చారు.

## భవన నిర్మాణ కార్మికులకు సదుపాయాలు కల్పించాలి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్.**



మహేశ్వరం, ఆగస్టు 17 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం మండల్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం అడ్డాలో కూలి రేట్ల బోర్డును ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు, పెన్షన్ సబ్సిడీతో పరికరాలు, ప్రభుత్వ రంగ సంస్థలలో పని కల్పించడం లాంటి చర్యలు చేపడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ఇవేవీ పట్టించుకోకుండా ట్యాక్స్ ద్వారా వస్తున్న డబ్బులను దారి మళ్లించి అనేక రూపాలలో ప్రభుత్వం ఉపయోగిస్తూ అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో రోడ్డు నిర్మాణాలు పార్కు నిర్మాణాలు ఎమ్మెల్యేల జీతాలకు ఉపయోగించినట్టుగానే ఈ ప్రభుత్వం కూడా ఈ నిధులను దారి మళ్లించే కుట్ర చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. సంక్షేమ బోర్డులు భవన నిర్మాణ కార్మికులు చేరి అందులో ప్రమాదవశాత్తు మరణించిన అంగవైకల్యం జరిగిన వివాహాలు, కాన్పులకు నిధులు ఇలాంటి సదుపాయాలు పొందాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాల కార్మికులు ఈ ప్రాంతంలో పనిచేస్తున్నారని వారందరూ సంఘంలో చేరి సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే లబ్ధి పొందాలని ఆయన కోరారు. సిఐటియు జిల్లా కోశాధికారి జి కవిత, జిల్లా ఉపాధ్యక్షులు అలువాల రవికుమార్ మండల కన్వీనర్ శేఖర్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా మహేశ్వరం ప్రాంతంలో కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం సిఐటియు కృషి చేస్తుందని వారు అన్నారు. కార్మికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కటికల శంకర్, కానాపురం చెన్నయ్య, కానాపురం రాజు, పేయ్యల రవి, జి రాములు, ప్రకాష్, డి యాదగిరి, ఒగ్గు మల్లేష్, పర్వతాలు ,కన్నయ్య, తిరుపతయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లి తండా లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం



శేరిలింగంపల్లి, 17 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో కలిసితో పర్యటించి ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి గోపనపల్లి తండా లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రియినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గాప్రసాద్ ,డిఈ విసాలాక్షి, ఏఈ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శేఖర్, మన్నే రమేష్,రాజు, నరసింహ, సురేష్ శంకర్, విష్ణు, కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే కసిరెడ్డి పరామర్శ



మాడ్గుల ఆగస్టు 17 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని అందుగుల తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు కుమార్తె డెంగీ వ్యాధితో బాధపడుతు హైదరాబాదులోని ఓవైసీ వైద్యశాలలో చికిత్స పొందుతు శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వైద్యశాలలో ఆమె మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మలక్పేట కేర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపిటిసి బాలస్వామిని పరామర్శించి 5000/ రూపాయలు అదేవిధంగా పడకల్ గ్రామానికి చెందిన కౌసల్య ఎల్బీనగర్ లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతుండడంతో ఆమెను పరామర్శించి 5000/ రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి కి వచ్చిన హుండీ ఆదాయం డబ్బులు ఫిక్స్ డిపాజిట్



గండిపేట్, ఆగస్టు 17 (నిజం చెపుతాం): గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారికి బోనాల ఉత్సవాల్లో హుండీ ద్వారా వచ్చిన ఆదాయంలో పది లక్షల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరాజు, ఆలయ చైర్మన్ అరవింద్ మహేష్ తెలిపారు. శనివారం లంగర్ హౌస్ లోని యూనియన్ బ్యాంకు లో గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి ద్వారా వచ్చిన రూపాయలను 10 లక్షల రూపాయలను, ఐదు సంవత్సరాల పాటు ఫిక్స్ డిపాజిట్ ను ఆలయ కమిటీ సమక్షంలో చేశారు. గతంలో హుండీ ద్వారా డబ్బులు సుమారు 10 లక్షల పైనే వచ్చినా కూడా ఫిక్స్ డిపాజిట్ చేయలేదని, ఈ సంవత్సరం అమ్మవారి పేరిట పది లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దేవాలయం వృత్తి పని వారి సంఘం అధ్యక్షులు తంగడపల్లి శివశంకర్, మాజీ అధ్యక్షులు బొమ్మల సాయి బాబా, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగి ,ఇస్నాపూర్ గ్రామంలో వైద్య సేవలు బంద్




**- వైద్య లోకం కన్నెర్ర... వైద్యురాలి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ...**

పటాన్ చెరు ఆగస్టు 17 (నిజం చెపుతాం)కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న విషయం తెలిసిందే. కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారాన్ని మరియు హత్యను ఖండిస్తూ ర్యాలీ తీయడం జరిగింది ముత్తాంగి మీనాక్షి హాస్పిటల్ నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు భారీ ఎత్తున ఆర్.ఎం.పి %డ% పి.ఎం.పి వైద్యులందరూ భారీ ఎత్తున వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన జిల్లా అధ్యక్షులు ఏ అనిల్ కుమార్, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ అప్సర్, డిస్టిక్ ఆర్గనైజర్ సెక్రెటరీ సత్యం, పటాన్చెరు మండల ప్రెసిడెంట్ బి.పాండు, పటాన్చెరు జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బి రాములు, పటాన్చెరు మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, వెంకటేశం,పటాన్చెరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీ.వీ.రెడ్డి , బొల్లారం మండల హానర్బల్ మెంబర్ మెంబర్ ఎండి మస్తాన్, ఎండి ముస్తాక్ .అహ్మద్ మరియు రామచంద్రపురం మండల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ డాక్టర్ పద్మ, వైద్య బృందానికి6 తరఫున కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను..

## ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం

**- వృక్షో రక్షతి రక్షిత అనే నానుడి కలదు**

**- పీవీ నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు**








సంగారెడ్డి ఆగస్టు17 (నిజం చెపుతాం)78వ స్వాతంత్ర్య దినోత్సవము , సందర్భంగా ఆగస్టు 12 రోజున (అంతర్జాతీయ యువజన దినోత్సవమును ప్రతి సంవత్సరం ఆగస్టు 12 న జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కలిగించేందుకు అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ప్రకటించింది.) , మల్కాజ్గిరి కి సమీపంగా ఉన్న నేరేడ్మెట్ లోని , ట్రీ పార్క్ వద్ద ఏ.ఎస్.ఈ.జెడ్ వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ (ప్రపంచ పరిచర్య సంస్థ దేవుని సంఘము)యొక్క విశ్వవిద్యాలయ విద్యార్థులు భావితరాల గురించి ఆలోచించి చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. వృక్షో రక్షతి రక్షిత అనే నానుడి కలదు. ఈ చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా పీవీ నరసింహారావు కుమారుడైన గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పివి ప్రభాకర్ రావు హాజరయ్యారు. మరియు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్.జితేందర్ రావు తనుగులగారు మరియు మల్కాజ్గిరి సిసిఎస్ క్రైమ్ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ సోలోమోన్ మరియు మల్కాజ్గిరి జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ మహేశ్వరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రాముఖ్యంగా దక్షిణ కొరియా అసేజ్ విద్యార్థులు మరియు హైదరాబాద్ పట్టణ అసేజ్ విద్యార్థులు 120 మంది కలిసి ట్రీ పార్క్ వద్ద , పార్కును పరిశుభ్రపరిచి , 140 మొక్కలు నాటి , తొట్టీలు చేసి , నీళ్లు పోశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు అసేజ్ విద్యార్థులు ఈ కార్యక్రమం చేపట్టారు. భారతరత్న పురస్కారం భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం. ఇది జనవరి 2, 1954లో భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత స్థాపించబడింది. భారతరత్న అవార్డు ఒక వ్యక్తికి ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారంగా పరిగణించబడుతుంది. సి.వి రామన్, ఏ.పి.జె అబ్దుల్ కలాం మరియు నెల్సన్ మండేలా సహా 86 మంది భారతరత్న గ్రహీతలు ఉన్నారు.,మరియు 78వ స్వాతంత్ర దినోత్సవం యొక్క సందర్భంగా , భారతరత్న అవార్డు గ్రహీత , భారతదేశానికి 10వ ప్రధానమంత్రి ప్రధానమంత్రి అయిన పీ.వీ. నరసింహారావు కుమారుడైన , పీవీ ప్రభాకర్ రావు , అసేజ్ విద్యార్థుల యొక్క చెట్లు నాటే స్వచ్ఛంద కార్యక్రమం పరిశీలించి వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు జితేందర్ రావు గారు మరియు సిసిఎస్ మల్కాజ్గిరి క్రైమ్ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ సోలోమోన్ మరియు జిహెచ్ఎంసి , జోనల్ కమిషనర్ , సికింద్రాబాద్ శ్రీ .రవికుమార్ అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. 1946 ఆగస్టు 15 ఈరోజు మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన దినోత్సవం. ఇదే రోజున ఆగస్టు 15 , 1945 కొరియా దేశం కూడా జపాన్ వలస పాలన నుంచి స్వాతంత్రం పొందుకున్నది. రెండు దేశాల స్వాతంత్ర దినోత్సవం ఒకే రోజు ఆగస్టు 15వ రోజు కావడంతో అటు దక్షిణకొరియా ఆసేజ్ వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల బృందము , మరియు హైదరాబాద్ అస్సేజ్ విద్యార్థుల బృందము ప్రశంసా పత్రం పొందుకోవడంతో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా , హర్ష ధ్వనులు వ్యక్తం చేశారు .అసేజ్ విశ్వ విద్యాలయ విద్యార్థుల అంతర్జాతీయ స్వచ్ఛంద గ్రూప్ , వరల్డ్ మిషన్స్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ద్వారా , దక్షిణ కొరియాలో ప్రారంభమై , ప్రపంచమంతా 175 దేశాలలో రక్తదానం , చెట్లు నాటడం మరియు కాలుష్య నివారణకు సంబంధించిన చర్యలు తీసుకోవడం అదేవిధంగా ప్రపంచాన్ని ప్రారంభం నుండి ముగింపు వరకు నలుమూలల కాపాడాలనే ఉద్దేశంతో తల్లి యొక్క హృదయంతో వారు పనులను చేపట్టుచున్నారు. పీ.వీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ యువతకు దోహదపడే కార్యక్రమాలు చేపట్టాలని మరియు వారు తప్పుదారిలో వెళ్లకుండా ఉండే లా చైతన్యం కల్పించే కార్యక్రమాలు మరియు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అసేజ్ విశ్వ విద్యాలయ విద్యార్థుల అంతర్జాతీయ స్వచ్ఛంద గ్రూప్ , వరల్డ్ మిషన్స్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ద్వారా పనిచేస్తున్నది. సంక్షిప్తంగా చెప్పాలంటే , వరల్డ్ మిషన్ సొసైటీ చర్చి అఫ్ గాడ్ , పరిశుద్ధ గ్రంథం యొక్కప్రవచనముల ప్రకారంగా వచ్చిన రెండవ రాకడ క్రీస్తుయైన , క్రీస్తుఅన్ సాంగ్ హోంగ్ గారి ద్వారా 1964లో స్థాపించబడింది. మరియు పరిశుద్ధ గ్రంథం యొక్క బోధనల అనుసరముగా విశ్రాంతి దినము , పస్కా పండుగ ఆచరించుచు , తండ్రియైన దేవునితోపాటు తల్లియైన దేవున్ని విశ్వాసిస్తుంది. మరియు వరల్డ్ మిషన్స్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ ద్వారా పనిచేస్తున్న అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు , భవిష్యత్తులో ఇంకా చెట్లు నాటే కార్యక్రమాలు మరియు రక్తదానం మరియు , స్వచ్ఛంద కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా , చేపట్టుటకు ఆశిస్తున్నామని తెలిపారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



ముస్తాబాద్, ఆగస్ట్ 17, (నిజం చెపుతాం) ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల్లో భాగంగా ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం' గురించి కేటీఆర్ మహిళలను కించ పరిచే విధంగా మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకుని రాష్ట్రంలోని మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను చులకన చేసి మాట్లాడుతున్న కేటీఆర్ తన పద్ధతి మార్చుకోవాలని, మరో సారి మహిళలను చులకన చేస్తే మహిళల చీపురు దెబ్బలు తింటారని,మహిళలకు ఉచిత ప్రయానం పై అక్కసుతోనే ఆ స్కీం పై కేటీఆర్ చులకన భావంతో మాట్లాడుతున్నారని, మహిళలంటే బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్సులు వేసే వాళ్ళలాగా కనిపిస్తున్నారామీకేమన్న తమాషాగా ఉందా బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. పబ్బులు క్లబ్బుల సంస్కృతి కేటీఆర్ ది.ఆయన డాన్స్ కల్చర్ ని ప్రజల మీద రుద్దాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ముస్తాబాద్, ఆగస్ట్17, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు. పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని మాట్లాడిన నేతలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ల నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్)కాప్రా డివిజన్ నందు కోల్కతా లో జరిగిన వైద్య విద్యార్థిని అత్యాచార హత్య ఘటనపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చెయ్యాలని జూడ లా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# వెస్ట్ బెంగాల్లో జరిగిన అమానుష ఘటనపై డాక్టర్లు పాటిస్తున్న ధర్నాచౌక్‌లో ఈటల రాజేందర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్) వెస్ట్ బెంగాల్‌లో జరిగిన అమానుష ఘటనపై దేశవ్యాప్త బంద్ పాటిస్తున్న డాక్టర్ల ధర్నాకు మద్దతు తెలిపారు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. ఆయన మాట్లాడుతూ : బెంగాల్ రాష్ట్రంలో జరిగిన అమానుషదాడిని ఖండిస్తున్నాను. ఇలాంటి సభ్యసమాజం తలదించుకునే పరిస్థితి ఇంకెప్పుడూ కలుగకూడదని దేశవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నందుకు నా మద్దతు ఉంటుంది. గతంలో పాలకులు ఇచ్చిన హామీలు సరిగ్గా అమలు కాకపోవడం వల్ల, ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రజలకు ప్రాణదానం చేసే డాక్టర్లు ఇలా రోడ్ల మీదకు రావడం చాలా దురదృష్టం. చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి డాక్టర్ చదువు చదివిన వాళ్లు ఇలా రక్షణ కరువు కావడం ఎంతో బాధ కలిగిస్తోంది. ఒక డాక్టర్‌గా పేరు రావాలంటే ఎంతో కష్టం. ఐదేళ్ల ఎంబీబీఎస్ మాత్రమే కాక, మళ్లీ ఎండీ చదివితేనే డాక్టర్‌కు మంచి గుర్తింపు వస్తుంది. గవర్నమెంట్ ఆసుపత్రులలో సరైన సౌకర్యాలు లేకున్నా, వైద్యులు ఎంతో బాధ్యతతో తక్కువ జీతాలకే పనిచేస్తున్నారు. ఇలాంటి కామాంధులకు చాలా కఠినమైన శిక్షలు వేయాలని కోరుతున్నాను. ఇలాంటి సైకో శాడిస్టులకు, మానవ మృగాలకు సమాజమే సరైన శిక్ష వేయాల్సిన అవసరం ఉంది. ఇలాంటి వాటికి కఠిన చట్టాలు తీసుకురావడం ఎంతో అత్యవసరం. నాగరికులమని చెప్పుకుంటూ ఇంకా ఆటవిక సంస్కృతి వైపు మళ్లుతున్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా, మేధోమధనం జరగాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సైకోలను ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నాను. డాక్టర్లకు పూర్తి రక్షణ కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వీరికి సంఘీభావం తెలియజేస్తున్నాను అని అన్నారు,

# ఎమ్మెల్సీ కోదండరాం కు హార్దిక శు భాకాంక్షలు సదానందం గౌడ్



కల్వకుర్తి ఆగస్ట్ 17 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర సాధకుడు టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హైదరాబాద్ టీజేఎస్ ఆఫీసులో కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందం గౌడు ,ప్రొఫెసర్ ఎస్.కె మహమ్మద్ కు శాలువా కప్పి పూలబోకేతో హార్థిక శు భాకాంక్షలు తెలియజేశారు .గత ప్రభుత్వం ఉద్యమకారులను 10 ఏండ్లుగా విస్మరించడమే కాకుండా అణచివేత ధోరణి తో ఇబ్బందులు పెట్టారు. కానీ నేటి ప్రజా ప్రభుత్వము తెలంగాణ ఉద్యమ నిర్మాణ రూపకర్త ,ఉద్యమ ఆకాంక్షలకు ప్రతిరూపంగా ఉన్న కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించడం ఆనందంగా ఉందని సదానందం పేర్కొన్నారు.ఎమ్మెల్సీ తోనే సరిపట్టకుండా విద్యాశాఖ మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు పేర్కొన్నారు.

# ప్రతీ ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలి

**- జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి అభినందనీయం:**
**- 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి:**
**- 72 మంది గ్రామీణ యువతీ, యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేత:**
**- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్:**



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు17, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ చొరవతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళ ఏర్పాటు చేసి రుద్రంగి, వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువతి యువకులకు అవగాహన కల్పించి, వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, డ్రైవింగ్ లైసెన్సు కి సంబంధించిన ఆన్లైన్ పరీక్ష పై అవగాహన కల్పించి, పరీక్షలో ఆర్హత సాధించిన 72 మందికి ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో లర్నింగ్ లైసెన్స్ అందించి వారికి డ్రైవింగ్ టెస్ట్ పెట్టి అర్హత సాధించిన వారికి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రవాణా శాఖ అధికారులతో కలసి లైసెన్స్ లను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో సామాజిక స్పృహతో మంచి కార్యక్రమానికి నాంది పలికారని, శాంతి భద్రతలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ జిల్లా పోలీసులు విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లా పోలీస్ శాఖ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో శాంతి భద్రతలను కాపాడుతునే విన్నూత కార్యక్రమాలతో ప్రజలకు చేరువ అవుతున్నారని, పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ వట్టి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.డ్రైవింగ్ వచ్చి అర్హులైన వారందరూ కచ్చితంగా డ్రైవ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన సందర్భలలో మొదటగా అడిగేది లైసెన్స్ అని, ప్రమాదాలు జరిగిన సమయాల్లో లైసెన్స్ కలిగి ఉండటం వలన ప్రమాద భీమా లాంటివి వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, పోలీస్ సిబ్బంధి, ప్రజలు, యువకులు తధితరులు పాల్గొన్నారు.

# కాప్రా ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17( నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం కాప్రా ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు పట్టికను చూసి హాజరు కానీ టీచర్స్ మీద చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది.నాణ్యమైన ఫుడ్ నీ విద్యార్థులకు అందించాలని ఆయన అన్నారు.అనంతరం పాఠశాలలో జరిగిన స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ,బాపు రాజ గోపాలం బాబీయా నాయక్ , శ్రీనివాస్ చారి బి ఆర్ ఎస్ నాయకులు ఇంద్రయ్య , మైసయ్య , భాస్కర్ గౌడ్ ,మచ్చ శ్రీకాంత్ గౌడ్, కొప్పుల కుమార్, పిల్లి సాయి రాము, వడ్లకొండ కృష్ణ గౌడ్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# "సురక్షా భారత్" రాఖీ పండుగ మహోత్సవం,ఆధ్వర్యంలో 18, ఆదివారం రోజున "రాఖీపండుగ వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్ ) ఉప్పల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నకి చెల్లె, అక్కకి తమ్ముడు మీకు నేనున్నాను అనే ధైర్యాన్నిచ్చే పండుగ రాఖీ పండుగ అని అన్నారు, మల్కాజ్గిరి పరిధిలోని ఉప్పల్ భగయత్ లో గల శిల్పారామంలో సాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలతో పాటు రాఖీ పండగ జరగనున్నదని ఈ కార్యక్రమానికి ఉప్పల్ ప్రజలు కాలనీలలో అపార్ట్మెంట్లలో నివాసముండే వారందరూ ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ .ముఖ్య వక్త వనవాసి కళ్యాణ ఆశ్రమం ప్రశిక్షణా కమిటీ సభ్యులు కొరిగింజ రామచంద్రయ్య .వక్త,జాతీయ సాహిత్య పరిషత్ ప్రాం సంఘటన కార్యదర్శి సూర్యనారాయణ మూర్తి.అతిథికవి, సామాజిక విశ్లేషకులు డాక్టర్ భాస్కరయోగి, హాజరవుతారని మీరు కూడా కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము

# పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాదరక్షలు, బెల్ట్, టై పంపిణీ

**- పేద మధ్యతరగతి విద్యార్థులకు అండగా ఉంటాం.**
**- విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా రాణించాలి**
**- దాతలను అభినందించిన మాజీ మేయర్, బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్)ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు అందరూ నిరుపేదలే.. పిల్లలను బడికి పంపించడం కూడా తల్లిదండ్రులకు భారమే.. తల్లిదండ్రులు భారంగా భావించకుండా ఉండటానికి బడికి వచ్చే పిల్లలకు ప్రభుత్వం భోజనం, దుస్తులు, పుస్తకాలతో పాటు అనేక వసతులు కూడా కల్పిస్తోంది.... పేద, మధ్యతరగతి విద్యార్థులకు అండగా నిలవాలనే సంకల్పంతో తమవంతు సాయంగా రాపోలు వెంకటేశ్వర్లు,రాపోలు సుదర్శన్, స్వాతి లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక, పాఠశాల, ఉర్దూ పాఠశాలకు చెందిన సుమారు 750 మందికి విద్యార్థులకు సుమారు రూ. 3లక్షల విలువ కలిగిన కాళ్లకు షూస్, నడుముకు బెల్ట్, మెడలో టై లను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారని, విద్యార్థులకు ఆంగ్లంలో విద్యాబోధన, అదనపు తరగతి గదుల నిర్మాణం, నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, నోటు పుస్తకాల పంపిణీ, కంప్యూటర్, డిజిటల్ క్లాస్ రూమ్ విద్యాభోదనలతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు ప్రపంచంతో పోటీ పడుతున్నారని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.పాఠశాలలో అవసమైతే విద్యావాలంటీర్లను ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ కొల్తూరి మహేష్ మాట్లాడుతూ...సర్కారు బడుల్లో చదివేది పేద విద్యార్థులే కాబట్టి వారికి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలు సర్కారు బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పేదల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సర్కారు బడిలోని పిల్లల విద్యను ప్రోత్సహించడానికి షూస్, బెల్ట్, టై పంపిణీ చేస్తున్న దాతలు రాపోలు వెంకటేశ్వర్లు,రాపోలు సుదర్శన్, స్వాతి లకు అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి,జావీద్ ఖాన్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటి అధ్యక్షులు జిలాని పాషా, శంకర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసిన గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నిర్మాత గడ్డం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కాంగ్రెస్ పరిపాలన తీరుపై అడిగి తెలుసుకున్నారు. చిత్ర పరిశ్రమకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ, హీరో సందీప్, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్లోని న్యూ రాంనగర్, కుమ్మరి కుంటలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సుడిగాలి పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్)చిలుకానగర్ డివిజన్లోని న్యూ రాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కుమ్మరి కుంట కాలనీలో జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్, విద్యుత్ , ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి నూతన ప్రతిపాదనలు చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది,న్యూ రామ్ నగర్ కాలనీలో పలు వీధుల్లో నూతన సీవరేజ్ లైన్ల కొరకు కొత్త ప్రతిపాదనలు చేయాల్సిందిగా అదేవిధంగా, బాగా దెబ్బతిన్న సిసి సీసీ రోడ్ల ప్లేస్ లో కొత్త సిసి రోడ్లకు ప్రతిపాదనలు తయారు చేయాలని, కాలనీలో అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శానిటేషన్ డిపార్ట్మెంట్ ద్వారా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కాలనీ మొత్తాన్ని శుభ్రపరచాల్సిందిగా శానిటేషన్ డిపార్ట్మెంట్ ని ఆదేశించడం జరిగింది, కుమ్మరి కుంట లోని ఓపెన్ నాలాలను పూర్తిగా డీసిల్టింగ్ చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. సాయంత్రం పూట దోమల నివారణకు ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ద్వారా ఫాగింగ్ చేయాల్సిందిగా ఎంటమాలజీ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది, అదేవిధంగా బాగా దూరంగా ఉన్న ఎలక్ట్రికల్ వైర్ల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగింది,కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డి ఈ నిఖిల్ రెడ్డి ,ఏఈ రాజ్ కుమార్, శానిటేషన్ డిపార్ట్మెంట్ డి ఈ చందన , సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఏజీఎం రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ శేఖర్, ఉపేందర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి నవీన్, కాలనీ సభ్యులు సిద్దయ్య ,హనీఫ్, ప్రభాకర్, జ్ఞానేశ్వర్ , తాహెర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,మహమూద్, బంటి, మొదలగువారు పాల్గొన్నారు.

# పోడు పట్టాలు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి బ్యూరో 17 ఆగస్టు (నిజం న్యూస్) : పోడు పట్టాలు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క తో కలిసి జిల్లా కలక్టర్లు, అటవీ శాఖ అధికారులు శాసన సభ్యులతో పోడు భూమి సమస్యల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోడు పట్టాలు ఇచ్చిన రైతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని, ఇచ్చిన పట్టా భూములకు హద్దులు చూపించాలని కలక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లాలో 419 దరఖాస్తులు ఆమోదించి 474 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. పోడు పట్టాలు పొందిన రైతుల సమస్యలు ఏమైనా ఉంటే అటవీ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డు తెగల అభివృద్ధి అధికారి సుషిత తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## రామగుండం పారిశ్రామిక కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్ల 24 గంటల బంద్




రామగుండం ఆగస్టు 17, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో.. ప్రభుత్వం, సింగరేణి, ఎన్టీపీసీ, ప్రవేట్ హాస్పిటల్స్ వైద్యులు శనివారం 24 గంటల బందును విజయవంతంగా.. నిర్వహించారు. మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా.. ఈరోజు గోదావరిఖని పట్టణంలో.. విధులను బహిష్కరించారు. గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ నుండి, స్థానిక చౌరస్తా వరకు వైద్యులు, తోటి సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించి అత్యాచార సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ.. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, దామెర అనిల్ కుమార్, డాక్టర్ క్యాసా శ్రీనివాస్, తోపాటు ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని, బందును విజయవంతం చేశారు. దేశంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఇకనైనా డాక్టర్లకు తగిన రక్షణ ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గర్భగుడిలో దేవుడుని ఎలాగైతే మనము కొలుస్తామో, మనిషి రూపంలో ఉన్న దేవుళ్ళు మన డాక్టర్లు. వీరిని మనమందరము గౌరవంగా చూస్తూ.. మన ఆరోగ్యాలను కాపాడే వారిని కాపాడుకోవడం మన ప్రభుత్వాల విధి. కనుక వారికి రక్షణతో కూడిన చేయూతనివ్వాలని మనమందరం కోరుకుందాం.

## రామగుండంలో థర్మల్ పవర్ ప్లాంట్ తరలించవద్దు: బిజెపి



రామగుండం ఆగస్టు 17, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని, అనేక సంవత్సరాల క్రితం నెలకొల్పిన మొట్టమొదటి సంస్థ జెన్కో.. పి థర్మల్ పవర్ ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లో.. ఇక్కడి నుండి తరలించవద్దని మరియు మూసి వేయవద్దని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అదేవిధంగా.. థర్మల్ పవర్ ప్లాంట్ ను ఇక్కడి నుంచి తరలించవద్దని విజ్ఞప్తి చేస్తూ జెన్కో అధికారులను సివిల్ డైరెక్టర్ అజిత్, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానందమును, కలసి వినతి పత్రం అందజేశారు. ఈ ప్లాంట్ వలన అనేక వేల కుటుంబాలు ఈ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో తమ జీవనాన్ని కలుపుతూ ఉన్నాయి. కొత్త ప్లాంట్ వచ్చినచో ఎన్నో వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ఆమె అన్నారు. లేనిచో ముందు,ముందు ఉద్యమాలకైనా సిద్ధమని వారు అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీ, పవర్ హౌస్ ప్లాంటును తరలించవద్దని ఆమె వారిని కోరారు.

## హిందూ ఐక్యవేదిక పిలుపు మేరకు గోదావరిఖని పట్టణం: బంద్




రామగుండం ఆగస్టు 17, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోని, బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈరోజు గోదావరిఖని పట్టణంలో.. హిందూ ఐక్య వేదిక ఇచ్చిన పిలుపుమేరకు గోదావరిఖని పారిశ్రామిక కేంద్రంలో.. బందును వాణిజ్య, వ్యాపార సంస్థలను మరియు పాఠశాలలు కాలేజీలు అన్ని స్వచ్ఛందంగా మూసివేసి, బందును విజయవంతం చేశారు. నిత్యవసర వస్తువుల విక్రయాలు సజావుగా జరిగాయి. సామాన్య మానవుడికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా బందును విజయవంతంగా కొనసాగించారు. బంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న దాడులు, అమానుష చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని, హిందూ ఐక్యవేదిక వాదులు కోరారు. ఇకపై ఎక్కడ ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని హిందూ ఐక్యవేదిక కోరింది.

## జీడీకే -11 ఇంక్లైన్ మేనేజర్ ని కలిసిన టీబీజీకేఎస్ నాయకులు



రామగుండం ఆగస్టు 17, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: ఆర్ జీ- 1 పరిధిలోని జీడికే -11 ఇంక్లైన్ గని నూతన మేనేజర్ గా,బి.మల్లేశం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.. స్వాగతం పలుకుతూ..అలాగే నూతన సేఫ్టీ ఆఫీసర్ గా.. సుధీర్ కుమార్ జా,నీ కూడా మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాదాసి రామ్మూర్తి, ఆర్జీ -వన్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, మోదు%శీ% పెల్లి రాజేశం, వాసర్ల జోసెఫ్, దాసారపు కుమార్, మాదాసి శ్రావణ్, సారయ్య నాయక్, కోటిలింగు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రు.

## వైన్ షాప్ సిండికేట్ల పై అధికారుల చర్యలు శూన్యం...

**-చర్యలు తీసుకోకుంటే లీగల్ గా వెళ్ళడానికి సిద్ధం.**
**-ఈ నెల 20 తర్వాత మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు.**
**-బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు.**



బయ్యారం:ఆగష్టు. 17.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లాలో వైన్ షాపుల సిండికేట్ మద్యం ప్రజల ప్రాణాలను హరిస్తూ కోట్ల రూపాయలను దండుకుంటుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం ప్రేక్షక పాత్ర వయించడం పై మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. శనివారం బయ్యారం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వారం రోజులుగా వైన్ షాప్ సిండికేట్, స్పిరిట్ మద్యంపై, బెల్ట్ షాపుల మద్యం విక్రయాలపై వరుస కథనాలు వస్తున్నా,సంబంధిత అధికారులు, ఆప్కారి శాఖ మొద్దు నిద్రలో ఉందా అని ప్రశ్నించారు. ఈ నెల 20 వరకు సంబంధిత జిల్లా అధికారులు ఆప్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకోకుంటే ప్రైవేటు వాహనాలలో ఎటువంటి అనుమతి లేకుండా వైన్ షాప్ ల సిండికేట్ మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తే చర్యలు తప్పవని, మద్యం బెల్టు షాపులకు తరలించే ప్రైవేటు వాహనాలు ఎవరు కూడా తరలించేందుకు రావద్దని హితవు పలికారు. కావాలని వస్తే ఏ విధమైన చర్యలు జరిగిన దానికి మా బాధ్యత లేదని వివరించారు. సిండికేట్ మద్యంలో సంబంధిత ప్రజాప్రతినిధులు మామూళ్ల మత్తులో జోగుతూ వైన్ షాప్ నిర్వాహకులు ఎమ్మార్పీ రేట్లు విక్రయించకుండా ప్రభుత్వం నుంచి వచ్చిన మద్యమును బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ బెల్ట్ షాప్ నిర్వాహకులు కమిషన్ చూసుకొని మద్యమును గ్రామాలలో,తండాలలో, గూడెం లలో విచ్చలవిడిగా విక్రయాలు చేపట్టడం నేరమని ప్రజా ఆరోగ్యం కాపాడవలసిన ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యాన్ని కాపాడకుండా రోగాల బారిన పడే విధంగా వ్యవహరించడం సహేతుకమైన విషయమని తెలిపారు. గుడుంబా నివారణపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో అదే విధంగా సిండికేట్ మద్యంపై స్పిరిట్ మద్యంపై బెల్టు నిర్వాహకులపై ఎందుకు బెల్ట్ తీయరని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి సిండికేట్ మద్యానికి స్వస్తి పలికి బెల్టు నిరోధానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అరికట్టేందుకు ఎంతవరకైనా పోరాడుతామని ఈ నెల 20 తర్వాత మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని మద్యం బెల్ట్ షాపులకు రాకుండా నిరోధించేందుకు తమ చర్యలు ఉంటాయని తెలిపారు.

## సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే




రామగుండం ఆగస్టు 17, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్న సే నో టు డ్రగ్స్ కార్యక్రమం అభినందన నియమని అన్నారు. వారికి ఎల్లప్పుడూ విజయమ్మ ఫౌండేషన్ ద్వారా.. సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. వారికి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రామగుండం యువత డ్రగ్స్ కు బానిసలు కాకూడదని వారి జీవితాలు మంచి దారిలో నడవాలని వారు ఆకాంక్షించారు. యువత చెడు అలవాట్లను మానుకొని సన్మార్గంలో నడవాలని వారి కుటుంబాలకు ఆదర్శప్రాయులుగా ఉండాలని కోరారు. యువత సన్మార్గంలో పయనిస్తే దేశం ముందుకు పోతుందని దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని ఆయన అన్నారు.

## ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం ను శాలువాతో సత్కరించిన ఓయూ జేఏసీ నాయకులు



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు,17: తెలంగాణ సకల జనుల సేనానిగా అమరుల ఆకాంక్షల తెలంగాణకై ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసి మండలి ఛట్ట సభలో అడుగుపెడుతున్న, ఆచార్య కోదండరాం సార్ కు శనివారం హైదరాబాద్ నాంపల్లిలో కలిసి శాలువాతో సత్కరించి,పూల బొక్కే ఇచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన,ఓయూ జేఏసీ నాయకులు మాలోతు రవి కుమార్,నిజామాబాద్ జేఏసీ ఇంచార్జ్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తా లో మహిళా డాక్టర్ పైన జరిగిన హత్యాచారం కి నిరసన తెలియజేస్తూ,విద్యార్థి ,ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు17(నిజం న్యూస్) కలకత్తా లో మహిళా డాక్టర్ పైన జరిగిన హత్యాచారం కి నిరసన తెలియజేస్తూ, ఇలాంటి సంఘటనలు మళ్ళి పునరావృత్తం కాకుండా బలమైన చట్టాలు తీసుకురావాలి అని తెలియజేస్తూ విద్యార్థి ,ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర నిరసన వ్యక్తం చేసి ఆర్డిఓ కార్యాలయం వరకు ఐఎంఏ అసోసియేషన్ వారితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు కల్లేపెల్లి సురేష్, ఏ బి ఎస్ ఎఫ్ , వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బి ఆర్ ఎస్ వి నర్సంపేట నియోజకవర్గ నాయకులు సదిరం వినయ్ భాస్కర్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి నరేష్,బి ఆర్ ఎస్ వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్,ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దు బి సి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్మ శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను అరెస్ట్ చేయాలి

**- భూక్య జంపన్న ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు**



ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు 17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించు కునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచారాన్ని నిరసిస్తూ జంపన్న అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట మహిళలపై అగాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏమిపట్టనట్లువ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహిళలపై దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని అయన కోరారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 17: కురవి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 374 వ,జయంతి పురస్కరించుకొని,గోప మండల అధ్యక్షులు బాలగని నవీన్ గౌడ్ అధ్యక్షతన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాల్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్,జిల్లా నాయకులు తాళ్లపల్లి రమేష్,చీకటి శ్రీనివాసులు,చిత్తనూరు శ్రీనివాస్ హాజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ..మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన వీరుడని అలాంటి పాపన్న గౌడ్ చరిత్రను ఊరు వాడ లలో జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ అతని ఆశయ సాధన కోసం ముందుకు సాగాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో పాపన్న విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గోరు రాజన్న,కత్తి వీరన్న,బండారి రమేష్,గోరు వీరయ్య, బాలగాని శ్రీనివాస్ గౌడ్,భరతపురపు వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కురవి ఎంపీడీవో కు ఘన సత్కారం



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు,17: కురవి మండల ఎంపీడీవో కోట.వీరబాబు విధి నిర్వహణలో సేవలకు గాను 78వ,స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరబాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగని శ్రీనివాస్,ఆవెరా మోహన్ రావు,చిన్నం గణేష్,బాజె వీరభద్రం,కృష్ణమూర్తి,కొత్తూరు (జి) కార్యదర్శి దివాకర్ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వారికీ ఘన సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామగుండం: నీటి సరఫరాకు అంతరాయం

రామగుండం ఆగస్టు 17, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియాలోని, పైప్ లైన్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న కారణంగా.. ఎన్ టి పి సి హెలిపాడ్ ఉపరితల జలాశయం పరిధిలోని కృష్ణా నగర్, శాలపల్లి, మల్కాపూర్, న్యూ పోరట్ పల్లి, జ%శీ%ఘాల పల్లి, తదితర ప్రాంతాల్లో.. మరో రెండు రోజుల పాటు నల్లాల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి. హెచ్. శ్రీ కాంత్ తెలిపారు. ప్రజలు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## పట్టణంలో ఐ ఎం ఏ ఆధ్వర్యంలో వైద్య సేవలు నిలిపివేసిన డాక్టర్లు

**- కోల్కత్తా ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ లో ట్రైనింగ్ డాక్టర్ పై అత్యాచారం హత్యకు నిరసనగా సమ్మెలో పాల్గొన్న స్థానిక మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్).కోల్కతా ఆర్ జి కార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం హత్యపై నిరసనగా శనివారం మహబూబాబాద్ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య సేవలు నిలిపి వేశారు. అనంతరం నిర్వహించిన సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , డాక్టర్ సౌజన్య .ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ రాథోడ్ ,డాక్టర్ రూప్ లాల్ , డాక్టర్ ప్రమోద్ రెడ్డి , అర్జున్ రెడ్డి , డాక్టర్ వెంకట్రాములు , డాక్టర్ అనిల్ గుప్తా , డాక్టర్ తల్లాడ సతీష్ , డాక్టర్లు, వైద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలను అనుసరిస్తూ పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి



**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా పరిధి లోని సీఐలు, డిఎస్పీలతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గ్రేవ్ కేసులు పై సమీక్షా సమావేశం శనివారం నిర్వహించినారు. ఈ సమీక్షాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ కేసులు , మర్డర్, రేప్, పోస్కో కేసుల గురించి అధికారులతో చర్చించి తగు సూచనలు చేయడం జరిగింది. పెండింగ్ లో ఉన్న కేసులు నూతన చట్టాలను అనుసరిస్తూ దర్యాప్తు పూర్తి చేయాలనీ అన్నారు. సైబర్ నేరాల పై గ్రామీణ ప్రాంతాలలో వారికి సైతం అవగాహనా కలిపించాలనిఅన్నారు. నిందితుండికి శిక్ష పడినపుడే ప్రజలకు పోలీస్ శాఖ పై నమ్మకం కలుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ డిఎస్పీ తిరుపతి రావు,డి.సిఆర్.బి సీఐ సత్యనారాయణ, సీఐ లు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధి ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉంది

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి, మురళీధర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్17, (నిజం న్యూస్)వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉన్నందువలన జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులకు కు వచ్చే పేషెంట్స్ లో ప్లేటులెట్స్ తగ్గుతున్న వారి వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియపర్చాలని ఎన్ ఎస్ ఐ ఏ జి పాజిటివ్ వచ్చిన ప్రతి కేసును డెంగీగా నిర్ధారించకుండా నిర్ధారణ కోసం ఎలిసా టెస్ట్ నిమిత్తం తెలంగాణా డయాగ్నస్టిక్ హబ్ కు కు పంపించాలని ప్రతి హాస్పిటల్ లో అందించే సేవలు,బెడ్ చార్జీలు ఇతర సేవల కోసం అయ్యే ధరల పట్టికను తప్పనిసరిగా అందరికి కనిపించే విదంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజామాన్యాలు చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. జి .మురళీధర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## దాట్ల హైస్కూల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**- పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన,**



స్టేట్ బ్యూ రో , ఆగస్టు 17,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల హైస్కూల్ లో పేరెంట్స్ టీచర్స్ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, తల్లిదండ్రులుగా మీరు ఉపాధ్యాయులుగా మేము కలిసి పిల్లల భవిష్యత్తు తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని, క్రమశిక్షణ, చదువు విషయంలో ఇంటి దగ్గర మీరు, పాఠశాలలో మేము శ్రద్ధ తీసుకోవాలని, చదువులో వెనక బడిన పిల్లలకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్నామని, పిల్లలను క్రమముగా పాఠశాలకు పంపి హాజరు శాతం పెంచాలని తద్వారా పాఠశాల అభివృద్ధిలో సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి యాభై మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరైనారు.

## దివ్యాంగుల సహాయ ఉపకరణాలు కోసం ధరఖాస్తూ చేసుకోవాలి

**- జిల్లా సంక్షేమ అధికారి.**

ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మహిళ, శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ములుగు జిల్లా ఆధ్వర్యంలో ములుగు జిల్లా రియుములుగునియోజకవర్గంలో దివ్యాంగుల సహాయ ఉపకారణల కొరకు ఈనెల 21 ,22, 23 తేదీలలో అలింకో వారిచే దివ్యాంగుల ఉపకరణాల లబ్ధిదారుల ఎంపిక మరియు నమోదు శిబిరంనిర్వహించబడుతుంది.ఈ శిభిరం యొక్క తేది వివరాలు ఈ నెల 21 న ములుగులో ఉదయం 10 గంటల నుండి గిరిజన భవన్ బండారపల్లి రోడ్డులో మరియు 22న పసర గ్రామ పంచాయతి కార్యాలయం లో ఉదయం 10 గంటల నుండి మరియు 23న ఏటూరు నగరంలో 10 గంటల నుండి గిరిజన భవన్ లో నిర్వహించబడుతుంది.ఈ ఎంపిక మరియు నమోదు శిబిరానికిఅర్హులైనదివ్యాంగులు ఈ క్రింది ధ్రువ పాత్రలతో శిబిరానికి హాజరు కాగలరు. 1.పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు2. సదరం సర్టిఫికెట్ 3.ఆదాయ ధ్రువీకరణ పత్రము /రేషన్ కార్డు 4. ఆధార్ కార్డు కాపీలు 5. యూ ఇ ఏ ఐ కార్డు లతో తప్పక హాజరు కాగలరు అని తెలియజేస్తున్నాం ఈ యొక్క అవకాశాన్ని జిల్లాలోని ప్రతి దివ్యాంగులువినియోగించుకోవలసినదిగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనిన తెలియజేశారు.గత మూడు సంవత్సరాల లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా లబ్ధి పొందిన దివ్యాంగులు అర్హులు కారు. వివరాల కోసం ఈ 9550135694,9849390877 ఫోన్ నెంబర్లనుసంప్రదించగలరు .గమనిక:- ఈ శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులను గుర్తించడం మాత్రమే జరుగుతుంది. గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలియజేసి, సహాయ ఉపకరణాల పంపిణి కార్యక్రమంనిర్వహించబడుతుంది .

## ఐలపూర్ లో హెల్త్ క్యాంపు నిర్వహించిన ఏ ఎన్ ఎమ్ సమ్మక్క





ఏటూరునాగారం(ఐలాపుర్) ఆగస్ట్ 17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏజెన్సీ ప్రాంతమైన కన్నాయిగూడెం మారుమూల ప్రాంతమైన ఐలపూర్ గ్రామంలో ఏ ఎన్ ఎమ్ సమ్మక్క సమక్షంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గడిచిన పది రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు దోమల పెరుగుదల,గ్రామంలో మురికి నీటి కాలువలతో జ్వర భాదితులు ఉన్నట్లు గుర్తించారు. జ్వర లక్షణాలు ఉన్న వల్ల రక్త నమూనాలను సేకరించి వారికి కావాల్సిన మందులు,అందించారు.అలాగే దోమల నివారణ,గురించి వివరించి వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా ,లాంటి జ్వరాల నుండి ఎలా బయటపడాలో సూచనలు ఇస్తూ, వేడి ఆహారాన్నీ మాత్రమే తీసుకోవాలని ,కాచి చల్లార్చిన నీటిని తాగాలని తగు సూచనలు చేశారు.అడవి మార్గాన కాళీ నడకన మైళ్ళ దూరం వెళ్లి,కొండాయ్ వాగును దాటుకుని వచ్చి హెల్త్ క్యాంపు నిర్వహించిన ఏ ఎన్ ఎమ్ సమ్మక్క,ఆశ వర్కర్ల మీద ఆనందం వ్యక్తం చేశారు గ్రామ ప్రజలు.

# అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**- రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయల శాఖ మంత్రి కొండా సురేఖ**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్).అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ ,పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ ,పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) తో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, డిఎఫ్ఓ బత్తుల విశాల్, తో కలిసి మహబూబాబాద్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.హైదరాబాద్ నుండి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు.రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణి అర్హులని అధికారులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ ,పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు.ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు,ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జర్గకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి ఆదేశించారు.పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు , ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) డేవిడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తాలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై హత్యాచారం, హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేయాలి

**- సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలి.**
**- పున:ర్జన్మను ఇస్తున్న డాక్టర్లను కాపాడుకోవాలి.**
**- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.**
**- వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి**
**- పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఆగస్టు17, నిజం న్యూస్)ఈ నెల ఆగస్టు 9వ తారీఖున పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది ఆగంతకులు సామూహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ. రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాలు ఈ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మనిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు. ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా హత్యాచారాలకు పాల్పడుతున్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు మహిళలకు మాత్రం న్యాయం జరగకుండా పోతుందని పేర్కొన్నారు. విద్యార్థులపై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. హత్యాచారం చేసిన నిందితులకు వేరే వారు ఎవరు అమ్మాయిలపైన మహిళలపైన అత్యాచారం చేస్తే ఈ విధంగా శిక్షలు ఉంటాయా అని తెలిసే విధంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిబిఐ కి అప్పగించిందని వారు సమగ్ర దర్యాప్తు చేసి వైద్య విద్యార్థి పై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పున:రావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందని అన్నారు. అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు సిద్దు, ప్రకాష్, దినేష్, మహేందర్, భరత్, భూషణ్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.


# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి.**
**- ఆగస్టు 20 నుంచి బి.ఎల్.ఓ ఇంటింటి సర్వే చేపట్టాలి.**



ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్ 17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ జాబితా విడుదల, నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ.ఓటరు నమోదు కార్యక్రమం పై రాజకీయ పార్టీలతో సమావేశం.ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సునిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదికారి.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుంచి అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా సవరణ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డిమాట్లాడుతూ, జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా నమోదు ప్రక్రియ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజలనుంచిఅభ్యంతరాలను స్వికరించాలని, రెండు శనివారాలు, ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని, డిసెంబర్24, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లైయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రుపోందించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలోఅవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్నపోలింగ్కేంద్రాలక్రమబద్ధీకరణ చేయాలని , అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్నపొరపాట్లుపరిష్కరించాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 79 వేల 822 ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీఈఓ ఆదేశించారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు . ఈ వీడియో కాన్పరెన్సు లో రెవెన్యూ డివిజన్ అధికారి కే. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# రావికుంట చెరువు మత్తడి ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలని కోరుకుంటున్న కాట కుమారస్వామి



చెన్నరావ్ పేట్ రిపోర్టర్ ఆగష్టు 17(నిజం న్యూస్ ) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామము రావికుంట చెరువు సర్వేనెంబర్ 110 గల భూమి 23 ఎకరాల 15 గుంటల భూమి గత కొన్ని సంవత్సరాల నుండి హైకోర్టు యందు మరియు లోకాయుక్త కోర్టు కేసు ఉన్నప్పటికీ ఆ తీర్పు వచ్చేలోపు చెరువు శికం లో ఉన్న భూములు అక్రమంగా పట్టాలు చేసుకున్నదే కాకుండా నీరు నిలువ లేకుండా చేసి పంట సాగుకు అనుకూలంగా గత కొన్ని సంవత్సరాల నుండి చెరువులో శిఖం భూమిలో ఎత్తు మల్లు చేసుకుంటూ 23 ఎకరాల భూమిని రెండు ఎకరాలకు అన్యాక్రాంతం చేయడం జరిగింది ఇట్టి విషయంపై ఎమ్మార్వో గారు తక్షణమే స్పందించి పూర్తి విచారణ చేపట్టి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారి కి మరియు ఆర్డిఓ కార్యాలయం సమాచార హక్కు చట్టం ద్వారా త్వానికి నిర్వహించడానికి సెక్షన్ 2(జె)(1) ప్రకారం వారికి ఒకే ఎకురంపై రెండు సర్వే నెంబర్లు ఎలా వచ్చాయి ఏ అధికారి చేశాడు చెరువు శిఖం భూమిని పట్టా భూమిని అక్రమంగా చేసిందే కాకుండా చెరువులో ఉన్న చేపలను నీటిని ఆ చెరువుపై గ్రామంలో ఉన్న రైతులు మత్స్య శాఖ 100 కుటుంబాలు ఆ చెరువుపై ఆధారపడుతూ జీవనం గడుపుతూ ఉన్న వారిపై పట్టించుకునే నాధుడే కరువైనట్టు అక్రమాలు చేస్తూనే ఉన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒకపక్క ప్రభుత్వ భూములను కాపాడడానికి సీఎంరేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ భూములను అక్రమాలు చేసిన వారిపై కఠినమైన చర్యలు చేపట్టినప్పటికీ అనేకమంది ఎమ్మార్వోలను ఆర్డిఓ లను అక్రమంగా పట్టాలు చేసిన వారిపై సస్పెన్స్ వేటు మరియు జైలు శిక్షలు హైకోర్టు సుప్రీంకోర్టులో వేసినప్పటికీ వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారులను తక్షణమే శిక్షలు విధించాలని కాట కుమారస్వామి కోరుకుంటున్న ముదిరాజ్ సంఘం

# అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయల శాఖ మంత్రి కొండా సురేఖ.**



ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ తెలిపారు. శనివారం రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణి అర్హులని అధికారులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. మన రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు.ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు.ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు, ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తేకఠినంగావ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గిరిజనులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి సీతక్క ఆదేశించారు.పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు, ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి డి పోచ%శీ% సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసనగా భారీ ర్యాలీ

చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 17(నిజం న్యూస్ )నర్సంపేట నియోజకవర్గము లోని హిందూ బంధువులకు తెలియజేయునది ఏమనగా బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన దాడులను నిరసనగా హిందూ సంఘాల ఐక్య వేదిక నర్సంపేట వారి ఆధ్వర్యంలో రేపుఉదయం 10 గంటలకు జరగబోయే మహా ర్యాలీ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ కూడలి వరకు ఈ ర్యాలీ సాగును. ఈ ర్యాలీలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చిన్ననాటి మిత్రులు



చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 17(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రము లోని హైస్కూల్లో 1994- 95 వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న బాకీ సుధాకర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబానికి తనతో చదువుకున్న స్నేహితులందరూ కలిసి 25,500 తన భార్య కుమారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర రవీందర్, మన్నెం వీరేందర్ రెడ్డి, కత్తి కుమారస్వామి, అనుముల సుధాకర్ ,పాలకుర్తి వెంకటేశ్వర్లు, పెండ్యాల యాదగిరి, చింతకాయల మహేందర్, ఖాజా పాషా, ముత్యం లక్ష్మణ్,తోట రవి, గొడిశాల విజేందర్, గూడ రవీందర్, ఎండి రఫీ ,ఉస్మాన్ పాష ,లక్కిడి కొమురయ్య, గోపు కరుణాకర్ రెడ్డి, నాంపల్లి కుమార్, చెలుకలపల్లి నరసింహస్వామి, రాకమ్ కరుణాకర్, కరెడ్ల రాజు, అన్న మహేష్ ,బొజ్జ పద్మ, వలస సుజాత ,ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళ ను అనాథను ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ బంజారా నాయకుడు



గార్ల, ఆగస్టు 17, నిజం న్యూస్:- గార్ల మండలం శేరిపురం మద్రిగూడెంకు చెందిన చాలా సంవత్సరాలు నుండి 90 సంవత్సరాలు వయసు మీద పడి, పక్షవాతం వచ్చి, నడవలేని స్థితిలో ఉండి, ఒక పూట చిన్ని తినకుండా ఆకలితో అలమటించే ధస్లీకి ఈ మధ్యలోనే అనుకోకుండా కుమారుడు కూడా చనిపోవడం, ఎలాంటి ఆస్తి పస్తులు, లేకుండా జీవచ్ఛములా ఉంటూ, పక్షవాతంతో నడవలేని స్థితిలో అనారోగ్యంగా ఉంటూ చిన్న పాక, లో ఉంటున్న జాటోతు దశ్లి నీ నిత్యం చూస్తూ చలించి అనేక సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న గ్రామ నాయకుడు, భూక్య బాలు భార్య సరిత, ఆగస్టు 17 న, వారి కొచ్చే ప్రైవేట్ ఉద్యోగంలో, భార్య భర్తలు చేసే రోజు పని నుండి 5,016 రూపాయలు స్థానిక ప్రజల సమక్షంలో వారి బాగోగులకు అందజేయడం గ్రామస్తులు అభినందించారు. ప్రభుత్వం మరియు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, ఎలాంటి సౌకర్యాలు జీవచ్ఛం లాగా ఉంటున్న దస్లీని ఆదుకోవాలని వెంటనే ప్రభుత్వం వారు పరిస్థితిని గమనించి ఇల్లు సౌకర్యం ఏర్పరచాలని, లేదా అనాధ ఆశ్రమాలలో నైన పంపెటట్లు ఏర్పాటు చేయాలనీ భూక్య బాలు పత్రిక మరియు మీడియా ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్ తాప్రియా వల్మ, రవి ఫూల్ సింగ్ రాంబాబు రమేష్ హరి సింగ్, చిన్ని అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి



తొర్రూరు ఆగస్టు 17(నిజం న్యూస్) నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు.ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమం శనివారం డివిజన్ కేంద్రంలో ని అన్నారం రోడ్డు లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ...నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గం లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు.అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను, ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ , స్థానికులు విక్రమ్, కార్తీక్ రెడ్డి, విజయ్ రెడ్డి, అరవింద్ రెడ్డి, గిరి, వెంకట్ రెడ్డి, గుండా సురేష్, ఉపేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, రాజు యాదవ్ , సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంగళ్లపల్లి, ఆగస్ట్ 17, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం, నేరెళ్ల గ్రామంలో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వార మంజూరైన 35000 రూపాయల చెక్కును బెల్లె శంకరయ్యకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల కుటుంబాలకు కొండంత ఆసరాగా నిలుస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు టోనీ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ అధ్యక్షుడు కోల శంకర్, పసుల లక్ష్మణ్, కోల ఆనంద్, తడ్కపెల్లి దుర్గయ్య, బెల్లె శ్రీనివాస్, బెల్లె తిరుపతి, కోల సామెల్, కొండవేని కనకయ్య తధితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ – పొలంబాట

**- ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య**




బయ్యారం :ఆగష్టు. 17.(నిజం చెపుతాం )ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని బయ్యారం మండలం కొత్తపేట సెక్షన్ నాగారం తండా మరియు నర్సా తండా గ్రామాలలో రైతుల పొలాల దగ్గర "విద్యుత్ శాఖ - పొలంబాట" కార్యక్రమాన్ని, రైతుల సమక్షంలో పెరుమళ్లపెల్లి విజయ్ , డీ ఈ మహబూబాబాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్యహాజరయ్యారు.సుమారుగా వంద మంది కి పైగా రైతు సోదర, సోదరీమణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "విద్యుత్ శాఖ - పొలం బాట" ముఖ్య ఉద్దేశాన్నిఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య వివరిస్తూ ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రత్తలు వహించాలని చెప్పారు. స్తంభాలను లేదా కరెంటు వైర్లను తడి చేతులతో ముట్టుకోరాదు అని చెప్పారు. ఏదైనా ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ పోతే విద్యుత్ సిబ్బంది కి సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, మరియు రైతులు భద్రత సూత్రాలను మరియు విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు..ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం గురించి రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసారు. అలాగే రైతులు తమ యొక్క సమస్యలను అధికారుల కు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , నాయకులు, రమేష్ ఏ డి ఇ కొరవి , ఏ . ఈ కొత్తపేట సుమన్ , సబ్ ఇంజినీర్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలి

**- అఖిలపక్ష పార్టీల డిమాండ్.**



బయ్యారం :ఆగష్టు. 17.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలోని దొరన్న విజ్ఞాన కేంద్రంలో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గౌని ఐలయ్య .మండ రాజన్న లు మాట్లాడుతూనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 ఫిబ్రవరి 16న శంకుస్థాపన చేసి హామీ ఇచ్చిన ప్రకారం రోల్లపాడు చెరువు. బయ్యారం చెరువులను రిజర్వాయర్స్ గా మార్చి ఏజెన్సీ ప్రాంతాల వ్యవసారంగానికి నీ లందిస్తానని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు కాలయాపన చేసి చివరికి సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఏజెన్సీ ప్రాంతాలకు అందించకుండా. అన్యాయం చేశాడని అన్నారు. కెసిఆర్ రోల్లపాడు చెరువులో శిలాఫలకం. భక్త రామదాసు ప్రాజెక్టు శిలాఫలకం ఒకే రోజున శంకుస్థాపన చేశారు. భక్త రామదాసు ప్రాజెక్టు 11 నెలల్లో పూర్తి చేసిన ప్రభుత్వం తొమ్మిదేళ్లు గడిచిన సీతారామ ప్రాజెక్టు పనులకు అతిగతి లేకుండా పోయింది. సీతారామ ప్రాజెక్ట్ నుండి నాగార్జునసాగర్ ఆ యకట్టుప్రాంతం పాలేరుకు.అక్కడి నుంచి ఆంధ్రకు నీళ్లు పంపించే విధంగా ఉన్న కాలులను ఆగమేగాల మీద పూర్తి చేయడం ట్రైల్ రన్ చేయడం చూస్తే ఏజెన్సీ మండలాలపై. ఆదివాసి ప్రజలపై ఉన్న వివక్ష త. బయట ప్రాంతాలకు నీటి తరలింపు పై ఉన్న ప్రేమ అర్థం చేసుకోవచ్చని వారన్నారు. అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత డిజైన్ని అమలు చేయకుండా. రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా .బయ్యారం చెరువుని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా ఉన్న డిజైన్ మార్చి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసింది. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఏజెన్సీ మండలాల వ్యవసాయ భూములకు అందిస్తారని ఆశపడ్డ ఏజెన్సీ ప్రజలకు నిరాశే మిగిలింది. మొదటి డిజైన్ ప్రకారంగా రోల్లపాడు చెరువు. బయ్యారం చెరువులను రిజర్వాయర్లుగా మార్చి ఏజెన్సీ మండలాలకు నిరం అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగావిజ్ఞాపన పత్రాలను కూడా ఇవ్వకుండా వామపక్షాల నాయకులను ఉద్యమకారులను అక్రమంగా నిర్బంధించడం జరిగింది. ఇల్లందులో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి దుర్భాషలాడి కొట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజాపాలన ప్రజల కనీస హక్కులను కూడా గౌరవించకుండా హరించివేయడమేనని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పాత డిజైన్స్ ప్రకారం రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా .బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తూ ఏజెన్సీ మండలాల వ్యవసాయ భూములకు నీ అందించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఏజెన్సీ మండలాల ప్రజల కోపాగ్నికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం. రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా. బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తూ ఏజెన్సీ మండలాల భూములకు సాగునీరు అందించేంతవరకు ఐక్యంగా సమరసిల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జడ సత్యనారాయణ. వై యాకన్న. నామ బాబురావు రామచంద్రుల మురళి. తోకల వెంకన్న. కొదుమూరి నాగేశ్వరరావు. మెరుగుమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చి దిద్దాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా:**



తంగళ్లపల్లి, ఆగస్టు17, (నిజం చెపుతాం)విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, డైనింగ్ హాల్ ను పరిశీలించారు. విద్యాలయంలో ఎందరు విద్యార్థులు చదువు తున్నారని అడగగా, 248 మంది విద్యార్థులు ఉన్నారని, 35 మంది టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారని ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. అనంతరం మెనూను పరిశీలించి, కిచెన్ లో సిద్ధం చేస్తున్న అన్నం, కూర ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి ఫ్యాన్లు, విద్యుత్ దీపాల పని తీరును పరిశీలించారు. పలువురు విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. వారికి పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులను పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా సిద్ధం చేయాలని, ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర సబ్జెక్టుల్లో రాణించేలా తర్ఫీదు ఇవ్వాలని ఆదేశించారు. విద్యాలయం ఆవరణలో టాయిలెట్స్, నల్లాలు, సీపేజ్ సమస్యలను ప్రిన్సిపాల్ వివరించారు. కలెక్టర్ తో పాటు డీఈఓ రమేష్ కుమార్, విద్యాలయం టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలిని హత్య చేసిన నిందితులను వెంటనే ఉరి తీయాలి



తొర్రూరు ఆగస్టు 17 (నిజం న్యూస్)పశ్చిమ బెంగాల్ లో వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు.పశ్చిమ బెంగాల్లో వైద్యురాలి హత్యను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది శనివారం డివిజన్ కేంద్రంలో నిరసన తెలిపారు. ప్రైవేటు వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ, ఏరియా ఆసుపత్రి వైద్యులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ .. రక్షణ లేకుండా వైద్య సేవలు అందించాలంటే భయాందోళనకు గురికావాల్సి వస్తుందన్నారు.వైద్యులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు పార్లమెంటులో చర్చించి ప్రత్యేక చట్టం రూపొందించాలని కోరారు. రోగి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు శ్రమిస్తారని, ఎవరూ కావాలని నిర్లక్ష్యం చేయరని చెప్పారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే తప్పును వైద్యులపై నెట్టడం, దాడులు చేయడం సరికాదన్నారు.పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతాలోని ఆర్ జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ నిరసనలో వైద్యులు డాక్టర్ జ్వలిత , మీరాజ్, రమేష్ శంకర్, నందన, చైతన్య, ప్రవీణ్, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

## స్పందించిన ప్రభుత్వ విప్

**- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం:**



వేములవాడ, ఆగస్టు 17, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన నడిగొట్ల రాజేష్, లావణ్య దంపతులు బాబు నిన్న సాయంత్రం ఆడుకుంటూ బిల్డింగ్ పై నుండి కింద పడడంతో తలలో రెండు ఇనుప రాడ్ లు గుచ్చు కొని గాయాలపాలు కాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఫోన్లో వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించ వలసిందిగా ఆదేశించారు. కుంటుబానికి అండగా ఉంటాని తెలిపారు.

## చంద్రంపేట పాఠశాలలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్17, (నిజం చెపుతాం) సిరిసిల్ల, చంద్రంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలను జరుపు కున్నారు. విద్యార్థులు ఒకరికొకరు రక్షలు కట్టుకొని మిఠాయిలు పంచుకున్నారు. పిల్లలను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు, నువ్వు నాకు రక్షా నేను నీకు రక్షా మనమంతా కలిసి మన దేశానికి ధర్మానికి రక్షగా వుండాలని, తద్వారా మనమంతా సుఖ సంతోషాలతో వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం కొండికొప్పుల రవి, ముంజ రమ, వేముల అంజలి, గువలకొండ శ్రీనివాస్, ఒద్యారం మధుసూదన్, లత ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఐదు రూపాయల భోజన పథకం అమలు చేయాలి

**- గంధం సుమన్ మాదిగ దళిత రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు**



వనపర్తి బ్యూరో 17 ఆగస్టు (నిజం న్యూస్) : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ళలో ప్రభుత్వం ఐదు రూపాయల భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలని దళిత రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు గంధం సుమన్ రాజీవ్ చౌరస్తాలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుమన్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా గా ఏర్పాటైన నేపథ్యంలో తమ అవసరాల నిమిత్తం ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తూ, పోతూ ఉంటారు. ఈ క్రమంలో కొందరికి పనులు ఆలస్యం కావడంతో సాయంత్రం వరకు వేచి ఉండవలసి వస్తున్న తరుణంలో పేద ప్రజలు తమ ఆకలి తీర్చుకోవడం కోసం హొటల్లో భోజనం చేయాలంటే వంద రూపాయల పై మాటే ఇలాంటి పరిస్థితుల్లో స్తోమత లేని నిరుపేదలు నీళ్లు త్రాగి పస్తులుగా తమ గ్రామాలకు వెళుతున్నారని ఈ సందర్భంగా అధ్యక్షుడు సుమన్ అన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఐదు రూపాయల భోజన పథకం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 17 వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి గారి ఆదేశాల మేరకు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులువనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ గారు వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ గారు మరియు వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య గారు మున్సిపల్ కౌన్సిలర్స్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారు అందరు కలిసి బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది

# అసంపూర్తిగా రైతు రుణమాఫీ: సిపిఐ



వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(నిజం న్యూస్)రెండు లక్షల రుణమాఫీ అసంపూర్తిగా జరిగిందని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు జే రమేష్ అంటారు. శనివారం పానగల్ మండలం వెంగలాయిపల్లి సిపిఐ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వనపర్తి జిల్లాలో 15 సింగిల్ విండోలు ఉన్నాయని, 7 సింగిల్ విండోలలో చాలామంది రైతుల పేర్లు సీఈవోలు ఆన్లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల రుణమాఫీ కాలేదు అన్నారు. ఉదాహరణకు రాజనగరం సింగిల్విండోలో 52 మంది రైతుల పేర్లు ఆన్లైన్ చేయలేదని, 184 మంది రైతులకు అసలు మాత్రమే మాఫీ అయిందని చెప్పారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికి రుణాలు మాఫీ కాలేదని వనపర్తి మండలం లో ఒక సింగిల్ విండో అధ్యక్షుడు ఎస్బిఐలో లక్షన్నర రుణం తీసుకోగా రుణమాఫీ జాబితాలో అతని పేరు లేదన్నారు. ఒక సింగిల్ విండో వైస్ చైర్మన్ రూ. 42 వేలు రుణం తీసుకోగా మాఫీ కాలేదన్నారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలను గ్రామాల వారీగా సేకరించి,మాఫీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాఫీతో రుణ విముక్తులైన రైతులకు ఖరీఫ్ రుణాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ,రేషన్ కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తులు ఇచ్చారని పరిష్కరించాలన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం అర్హత అయిన వారు ఎదురుచూస్తున్నారన్నారు. హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సమావేశానికి ముందు ఇటీవల మరణించిన సిపిఐ నాయకులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.మాజీ ఉపసర్పంచ్ కాకం బాలస్వామి, వెంగలాయిపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మల్లెపు బాలస్వామి, తెల్ల రాళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి సహదేవుడు నాయకులు రామకృష్ణ వెంకటయ్య నరసింహా లక్ష్మయ్య పెంటయ్య రాముడు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,( నిజం న్యూస్)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కావ్యఅంజలీ ఇన్స్టిట్యూట్ అఫ్ డాన్స్ గురువు కుమారి కావ్య శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, హరి హర గజముఖ, లింగాష్టకం, దశావతార శబ్దం, ఇందరికి అభయము ఇచ్చు చేయి, బ్రహ్మాంజలి, హిందువుల తిల్లాన, కృష్ణాష్టకం, నీల మేఘ శరీర, భావయామి, ఇదిగో భద్రద్రి, జతిస్వరం, అల్లో నేరేళ్లో మొదలైన అంశాలను శ్రీ సూర్య హిమజ, దాక్షిణ్య, లక్ష్మి దేవాన్ష్, ఆరోహి, అక్షయ, నందిత, మౌక్తిక, భావిక, లౌక్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# రైతన్నలకు రిపోర్టర్ కు క్షమాపణ చెప్పిన సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్ మేనేజర్

**- రైతన్నలకు అండగా నిలిచిన భారతీయ జనతా పార్టీ నాయకులు**
**- కిసాన్ మోక్ష రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్యాంసుందర్ రెడ్డి. ఉపాధ్యక్షులు**
**- బాలకృష్ణ. ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్**




ఊర్కొండ న్యూస్ 17 నిజం చెబుదాం నాగర్ కర్నూలు జిల్లా.ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలోని సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇష్టారాజ్యం రైతన్నలకు నరకం చూపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఇదేంటనినిలదీసినరిపోర్టర్లతోఅవమానకరంగా మాట్లాడడం జరిగింది. ఇందుకుగాను భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో రైతన్నలకు రిపోర్టర్ కు అండగా నిలిచి ఈరోజు ఉరుకొండ పేట లోని సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్ దగ్గర నిరసన%ు% బ్యాంకు ముట్టడి కార్యక్రమం చేపట్టింది.ఇందులో నాయకులు మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న బ్యాంక్ మేనేజర్ పనికిమాలిన షరతులు పెట్టి రైతన్నలను ఎండలో గంటలకొద్దీ నిల్చోబెట్టడం జరుగుతుందని పైరవీ కారులు లేనిది బ్యాంకులో ఏ పని జరగదని ముఖ్యంగా బ్యాంక్ బిల్డింగ్ ఓనర్ ఇష్టారాజ్యం నడుస్తుందని ఈ విషయం సీనియర్ రిపోర్టర్ నిలదీస్తే నువ్వు ఏం పీక్కుంటావో పీక్కో నీ ఇష్టం వచ్చింది చేసుకో ఇష్టం వచ్చింది రాసుకో అని రిపోర్టర్ ను బయటకు తోసి అవమానపరచడం జరిగిందని అనేకమంది రైతన్నలు భారతీయ జనతా పార్టీకి ఫిర్యాదు చేయడం జరిగిందని దీంతో భారతీయ జనతా పార్టీ తరఫున బ్యాంకు ముట్టడి కార్యక్రమం చేయడం జరిగిందని బ్యాంకు ముందు ధర్నాకు దిగడంతో బ్యాంక్ మేనేజర్ దిగి రావడం జరిగిందని. భారతీయ జనతా పార్టీ రైతన్నల పక్షాన ముఖ్యమైన డిమాండ్ లలో రిపోర్టర్ జంగయ్యకుక్షమాపణచెప్పాలని.బ్యాంకులోపైరవీకారులకు తావు ఇవ్వకుండా చూడాలని అలాగే రైతన్నల కోసం కుర్చీలు. టెంటు. మంచినీటి వసతి కల్పించలని ప్రవేట్ పైరవీ కారులను బ్యాంకు లోపలికి రాకుండా చూడాలని కోరారు. రైతన్నల బ్యాంకు హోల్డ్ లో నుంచి తీయాలని కోరడం జరిగింది దీనికిగాను సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మీడియాతో మాట్లాడుతూ తను తప్పు చేశానని రిపోర్టర్ జంగయ్యలను క్షమాపణ కోరారు.అలాగే రైతన్నలకు కూడా క్షమాపణ చెప్పారు. భారతీయ జనతా పార్టీ డిమాండ్లను తను ఉన్నత అధికారులతో మాట్లాడి తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోక్ష రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి. ఉపాధ్యక్షులు బాలకృష్ణ. ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్. రవీందర్ గౌడ్. అరవింద్. తిరుపతి రెడ్డి. రాఘవేందర్ గౌడ్. శ్రీనివాస్ రెడ్డి. ఆనంద్ గౌడ్. నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నమిత అత్యాచారానికి నిరసనగా వెంకట్ రెడ్డి నగర్ లో క్యాండిల్స్ ర్యాలీ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17( నిజం న్యూస్) హంగిర్గా సుధీర్ ,దుర్గసాయి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్యాండిల్ ర్యాలీలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా కార్పోరేటర్ డాక్టర్ మౌమిత అత్యాచారం తీవ్రంగా ఖండిస్తున్నాను అని మహిళల పట్లా ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు ,కార్యక్రమంలో డాక్టర్లు ముక్తకంఠంతో అత్యాచారాన్ని ఖండిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ లు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో డాక్టర్లు సాయి సందీప్, నాగేష్ , మేఘన , సంజితవైష్ణవి, స్థానికులు గడ్డం సాయికిరణ్, అరుణ్ కుమార్, చెల్లోజు ఎల్లాచారి , అశోక్ , రంజిత్,ఉపేందర్, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆదమరిస్తే..ప్రాణాలు హరే

**- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం**
**- పొలాలపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు**
**- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు**




చర్ల ఆగస్టు 17 (నిజం న్యూస్ ) విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతుల ప్రాణాలకు సంకటంగా మారిందనే చెప్పాలి.ఏ మాత్రం ఆదమరచిన ప్రాణాలు గాల్లో కలిసిపోయినట్టే! ఇందుకు సంబంధించిన వివరాలను ఇలా ఉన్నాయి....తేగడ, మేడివాయ గ్రామాల మీదుగా గాంధీ నగరం వరకు త్రీఫేస్ విద్యుత్ మోటార్ లైన్ ఏర్పాటు చేశారు.ఇంతవరకు బానే ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి.ఏ మాత్రం ఆదమరచిన ప్రాణాలను హరించుకుపోయేటట్లు ఉన్నాయనే చెప్పాలి.గొమ్ముగూడెనికి చెందిన రైతు ఆవుల విజయభాస్కర్ రెడ్డి పొలం వద్ద త్రీఫేస్ విద్యుత్ లైన్ చేతికి అందే ఎత్తులో వేలాడుతోంది.దీంతో రైతులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రాణాలు పోకముందే అధికారులు స్పందించాలని వేడుకుంటున్నారు.శనివారం ట్రాక్టర్ ద్వారా దుక్కి దున్నుతున్న ఓ డ్రైవర్ క్షణల్లో తన ప్రాణాలను కాపాడుకున్నాడం.విద్యుత్ ప్రమాదాలు అనేకం గతంలో త్రీఫేస్ విద్యుత్ కారణంగా అదే గ్రామానికి చెందిన యువ రైతు మృతి చెందాడు. ఓ రైతు దూక్కిటెద్దు. మరో రైతుపాడి గేదె మృతి చెందింది. తేగడ గ్రామంలో మరొక రైతు పాడి గేద. కలివేరు చెరువు వద్ద విద్యుత్ కారణంగా మేతకు వెళ్లిన పది పశువులు మృతి చెందాయి ఆరోపిస్తున్నారు విద్యుత్ అధికారులు స్పందించి త్రీఫేస్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టాలని రైతులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు

# కార్పస్ మొక్కలను తొలగించాలని వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీమాజీ చైర్మన్ కనుబుద్ది దేవా



భద్రాచలం ఆగస్టు 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల భద్రాచలం ప్రధాన రహదారులపై గతంలో పల్లె ప్రకృతిలో భాగంగా నరసాపురం తురుబాక పంచాయతీలో సహా మండల వ్యాప్తంగా ప్రధాన రహదారుల పలు గ్రామాల్లో కోనో కార్పస్ మొక్కలను ఏర్పాటు చేశారు అని కోనో కార్పస్ మొక్కలు వల్ల క్యాన్సర్ మరియు ఇతర ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని తొలగించి వాటి స్థానంలో ఇతర మొక్కలను నాటాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తహసిల్దార్గారు, అశోక్ కుమార్.ఎంపీఓ.రామకృష్ణమాట్లాడుతూజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తగూడెం పాల్వంచ పట్టణాల్లో మున్సిపాలిటీ అధికారులు కోనో కార్పస్ మొక్కలను తొలగించడం జరిగిందని దుమ్ముగూడెం మండలంలో ఉన్న కోనో కార్పస్ మొక్కలను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.

# ఈనెల 21న తలపెట్టిన భారత్ బంద్ విజయవంతం చేయండి

**- జిల్లా మాల మహానాడు అధ్యక్షులుఅల్లాడి పాల్ రాజు**



భద్రాచలం ఆగస్టు 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా ఈ నెల 21 వ తారీఖున న జరిగే భారత్ బందు ని జయప్రదం చేయాలని మాల మేధావులు మాల ఉద్యోగులు మాల విద్యార్థులు ఐకమత్యంగా ఈ యొక్క బందు లో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక ఎ ఎం సి కాలని లో జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో చింతూరు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ పుట్టి రవి నక్కా సందీప్, కనకరాజు దేగల శివయ్య చీకటి దశింబాబు బర్ల రామకృష్ణ,బన్నీ ,నాని , వినయ్ ,పల్లాంటి వెంకన్న , ప్రవీణ్ ప్రకాశ్,చిన్నా , సంజీవ్..తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల కన్వీనర్ గా నియమితులైన పంజాల జైహింద్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆగస్టు 18న నిర్వహించే శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా పంజాల జైహింద్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ ఛైర్మెన్, సినీ హీరో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ కి,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గౌడ కుల సంఘం సభ్యులు , సర్దార్ సర్వాయి పాపన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పంజాల జైహింద్ గౌడ్ పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు బాధ్యత గౌరవం సహజ అలవాటుగా మార్చాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(నిజం న్యూస్) విద్యార్థులకు ఈ బాల్యం నుండే బాధ్యతలు గౌరవాన్ని సహజమైన అలవాటుగా మార్చాలని ఆ దిశగా ఇటు ఉపాధ్యాయులు అటు తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మణెమ్మ సూచించారు. శనివారం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ చదువుతోపాటు పిల్లల్లో ఇలాంటి మంచి గుణాలు అలవాటు చేస్తే ఉత్తమ సమాజ నిర్మాణం జరుగుతుందని అందుకు పాఠశాలలే వేదికగా తయారు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు తిలకించి ఎంతో అభినందించారు. పాఠశాల ప్రగతికి పూర్తి సహకారం అందిస్తామని తల్లిదండ్రులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 35 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ, మధు, భానుప్రకాష్, నిర్మల, లక్ష్మణ్, శిరీష, శశిరేఖ,శ్రీదేవి, ప్రతాప్ ,నరసింహ,వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు

# సోదరభావం చాటిన విద్యార్థులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ( నిజం న్యూస్) అన్నచెల్లిలి అనుబంధం జన్మజన్మల ఋణబంధం అనేపాటకు నిదర్శనంగా జిల్లా కేంద్రంలోని హంస వాహిని ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు రాఖీ పండగ సంబరాలు ఆనందోత్సవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా బాలికలు బాలురుకు రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వేడుకల్లో పాల్గొని చదువు తోపాటు సంస్కృతి సాంప్రదాయన్ని తమ పిల్లలకు నేర్పుతున్నందుకు పాఠశాల ఉపాధ్యాయూ లను ప్రత్యేకంగ అభినందించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు మిఠాయిలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఏ.ఈ ఉపేందర్ సన్మానిచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల



భద్రాచలం ఆగస్టు 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం సారపాక మేజర్ పంచాయతీలో తాల్లగొమ్మూరు నందు సబ్ స్టేషన్ అధికారి యైనటువంటి ఏ.ఈ. ఉపేందర్ రెడ్డి సన్మానించటం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్ మాట్లాడుతూ సారపాక మేజర్ పంచాయతీ గ్రామాల్లో ఎన్నో కరెంట్ సమస్యలతో బాధపడుతున్నటువంటి ప్రజలకు తన వంతు బాధ్యతగా చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు ప్రతి ఒక్కరికి సమస్యను తీరుస్తూ గ్రామ ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ మరియు స్వతంత్ర దినోత్సవ%శీ%నాడు జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ.ఈ చేసినటువంటి అనేక కార్యక్రమాలను గూర్చి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంగువ. రమేష్ కోటా నాగిరెడ్డి పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి ఎస్.కె రహీంఖాన్ తుమ్మల కిరణ్ కుమార్ చిట్టి మరియు కరెంటు డిపార్ట్మెంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

